VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704486

సంపుటి 24 సంచిక 111 | విజయవాడ 27—7—74 శనివారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	పోస్టుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

కండ్లకు రక్షణ కలిగించి అందములు ఇనుమడింపచేయును

దర్బారు కాటుక

ఉత్పత్తిదారులు

రాంబిరో కంపెనీ, బొంబాయి-4

దర్బారు కాటుక, తిలకం

తయారుచేయువారు.

ఏజెంట్లు: శ్రీ ఎం. శ్రీనివాసరావు ట్రేడ్ ఏజన్సీస్, విజయవాడ-1. ఫోన్: 4718.

ఇవీ లోకం



మేం కర్రీ చెయ్యడానికి నువ్వు తెస్తున్న నాటిరకం సూనెలో గూడా కర్రీవుంటే ఎలాగయ్యా? ఇదేం బాగాలేదు.

నీటి తీరువా రేటు ప్రకటన పొరపాటే

ముఖ్యమంత్రి ఒప్పుకోలు

హైదరాబాద్, జులై 26

లెక్సస్లేవర్ సమావేశం జరుగుతున్న సమయంలో పథకం తెలపకుండా నీటితీరువా రేటు పెంచుతూ ఉత్తర్వు చేయడం పొరపాటేనని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో ఒప్పుకున్నారు.

ఇలాటి పనులు మళ్లీ జరగకుండా జాగ్రత్త పడతామన్నారు. కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నిబంధన 344 కింద ఇచ్చిన నోటీసుకు సమాధానంగా మంత్రి పై విషయం చెప్పారు.

గతంలో స్పీకర్ ఒకసారి ఇలాంటి [illegible] రూలింగ్ ఇచ్చిన విషయాన్ని [illegible] గుర్తు చేస్తూ ప్రశ్నించినందుకు [illegible] అయ్యంగారు స్వేచ్ఛగానే నిరూపణ కంటె అయ్యంగారు స్వేచ్ఛగానే నిరూపణ ఇవ్వగలరని ఆశిస్తున్నారు.

విద్యాసౌకర్యాలకు ఆదాయ పరిమితి పెంచే సూచన

శాసనసభలో మంత్రి శ్రీ కృష్ణారావు ప్రకటన

హైదరాబాద్, జులై 26

విద్యా సంబంధిత సౌకర్యాలు కల్పించడానికి వార్షిక ఆదాయం పరిమితిని రు. 3,600 నుంచి పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడు శాసనసభలో చెప్పారు.

కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీకృష్ణకు సమాధానమిస్తూ ఈ ప్రతిపాదన ప్రభుత్వోద్యోగులకే పరిమితం కాదనీ ప్రజలందరికీ సంబంధించినదనీ అన్నారు.

జీవనవ్యయం విపరీతంగా పెరిగినందువల్ల ఆ పరిమితిని రు. 6 వేలకు పెంచాలని శ్రీ కృష్ణ కోరారు.

తమ ప్రతిపాదనను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయగలమని హామీ యివ్వలేనని శ్రీ వి. కె. రావుకు మంత్రి చెప్పారు. అమలు సమస్య విధులపై ఆధారపడి ఉంటుందన్నారు.

శ్రీకృష్ణ అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి యిలా చెప్పారు:

"ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో లైబ్రేరియన్లుగా డి. పి. ఇ. చే నియమించబడిన 24 మంది పట్టభద్రులు యింకా అశాస్త్రీయోద్యోగులుగానే కొనసాగుతున్నారు. 1964-71 మధ్య వారు నియమించబడ్డారని తెలిపారు.

హయ్యర్ సెకండరీ స్కూళ్ళలో ఇప్పుడు జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ హైస్కూళ్ళలో ఈ ఉద్యోగాలకు శాశ్వతాధికారి ఇంధనాలు రూపొందించే విషయంగూడా పరిశీలిస్తున్నామన్నారు. నిబంధనలు ప్రకటించగానే వారి సర్వీసులు క్రమబద్ధం చేసే విషయం చేపడతామన్నారు.

ఆస్పత్రులుగా 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

రాజమల్లు వెల్లడి

హైదరాబాద్, జులై 26

5 వ ప్రణాళికలో 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 50 మంచాలుండే ఆస్పత్రులుగా మారుస్తామని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

దీనికయ్యే ఖర్చంతా కేంద్ర మే భరిస్తుందని శ్రీరామలురెడ్డికి మంత్రి చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో కోటి రూపాయల ఖర్చుతో అదనపు ఆస్పత్రులద్వారా పెంచాలన్న ప్రతిపాదన ఉందన్నారు. అయితే ఏ కేంద్రాలద్వారా పెంచాలో ఇంకా నిర్ణయించలేదన్నారు. ఏమైనప్పటికీ గిరిజన ప్రాంతాల్లో ఆస్పత్రులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

ప్రాథమిక వైద్య కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడానికి కారణం ప్రాథమికేతర అర్హతలు ముందే రూపొందించుకొన్నప్పటికీ రాజకీయపు తీర్మానాలకు తోడ [illegible] పనులు చేపడుతుందని శ్రీ కుతిపూడి ప్రభాకరరావు అన్నారు. అలాంటివన్నీ జనరోపాయ మంత్రి చెప్పారు.

ముందూ ఈ ఆస్పత్రులలో ఆయర్వేద మన్నకు గర్భిణీ స్త్రీలకు వైద్య సాయపాటి సౌకర్యాలు కల్పించబడతాయన్నారు.

ప్రకాశం జిల్లా ఆస్పత్రి పడకల పెంపు

ప్రకాశం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో పడకల సంఖ్య 250 కి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ మందపాటి జగన్నాథ రెడ్డి (కమ్యూ) కి మంత్రి తెలిపారు. ఆస్పత్రి మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రస్తుత పని కలెక్టర్ కార్యాలయాన్ని తీసుకోవాలా, వద్దా అన్న విషయం ఇంకా నిర్ణయించలేదన్నారు.

1971 నుండి 1972 వరకూ ప్రస్తుత భవనం మరమ్మతుల కోసం రు. 58,300 వెచ్చించామని శ్రీ ఎ. కోటయ్యకు అమాత్య తెలిపారు. అక్కడి ఆస్పత్రిలో ప్రణాళికలో చేర్చబడకుండా ఉన్న పడకలు 30, ప్రణాళికలో చేర్చినవి 40 ఉన్నాయి. కన్ను, దంతాలు, సుఖవ్యాధులకు వైద్యసౌకర్యం చేసే నిపుణులను పంపామన్నారు.

జులై 30, 31 న అంతర్జాతీయ పరిస్థితిపై చర్చ

రాజ్యసభలో

న్యూఢిల్లీ, జులై 26

ఈనెల 30, 31 తేదీలలో రాజ్యసభలో అంతర్జాతీయ పరిస్థితి తీరు గురించి చర్చ జరుగుతుందని నేడు సభలో వెల్లడించారు.

జాతీయ వేతన విధానంపై నివేదిక

రహస్యంగా వుంచిన ప్రభుత్వ చర్యలపై రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, జులై 26

జాతీయ వేతన విధానంపై సుకుమాయ్ తన్ కమిటీ యిచ్చిన కాలాంతర నివేదికను రహస్యంగా వుంచిన ప్రభుత్వ చర్యలను నేడు రాజ్యసభలో అధికారపక్షసభ్యులు, ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

కాలాంతరనివేదికను ప్రభుత్వం యింకా పరిశీలిస్తున్నదనీ, యిప్పుడు దీనిని ప్రకటించగూడదనీ కార్మికమంత్రి శ్రీ రఘునాథ రెడ్డి చెప్పారు. వేతన విధానంపై కాంగ్రెస్ సభ్యులు శ్రీయుతులు మార్గరేట్ ఆల్వా అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

"ఈ నివేదికను అధ్యయనం చేయడానికి కార్మిక మంత్రిత్వశాఖ ఒక విధానాన్ని ఏర్పాటుచేసింది. మా మంత్రిత్వశాఖ కేంద్ర మంత్రివర్గ పరిశీలనకై ఒక పత్రాన్ని తయారుచేస్తోంది. దీన్ని ఖరారు చేయవలసుంది.

ఈ కమిటీ పరిశీలనాంశాలు యేమిటని జనసంఘ సభ్యుడు అడిగాడు.

"ఈ కమిటీ నివేదిక యింకా రహస్యపత్రమే" అని రఘునాథరెడ్డి అన్నాడు.

[illegible] రాదీయే, రాష్ట్రీయ [illegible] పరిషత్ పాలియాలో [illegible] అన్నారు.

"ఇది కమిటీ [illegible] రహస్య నివేదిక ఎలా అవుతుంది" అని కాంగ్రెస్ సభ్యుడు [illegible] అన్నాడు.

"మామూలుగా చెప్పాలంటే ఈ కమిటీ పరిశీలనాంశాలేమిటి? అంటే వేతన విధానాన్ని రూపొందించడానికి ఏలాగా దోహదపడే కొన్ని కొలమానాలు ఏవన్న విషయాన్ని అధ్యయనం చేయడమే లక్ష్యమని మంత్రి అన్నాడు.

దాన్నుండి ఒక్కటి యేమిటో సభ్యులకు తెలియకపోవడానికి కమ్యూనిస్టు సభ్యులు కారణమేమిటో అడిగాడు. పైగా మీరు ముఖ్యమైన విషయమేదో అని తప్పించుకుంటారు.

ఈ సమయంలో ప్రభుత్వం అమలుపరిస్తున్న పద్ధతి అసంతృప్తికరమైనదని [illegible] అన్నారు. తన [illegible] ప్రకటించిన కాలాంతర నివేదికను సభలో ప్రవేశపెట్టాలని [illegible] కోరారు. [illegible] రాదీయే, రాష్ట్రీయ [illegible] పరిషత్ పాలియా [illegible] అన్నారు.

"ఈ కమిటీ నివేదిక యింకా రహస్యపత్రమే" అని రఘునాథరెడ్డి అన్నాడు.

[

విశాలాంధ్ర

1974 జులై 27 శనివారం

చర్విత చర్వణం

అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభ చర్చను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానం యిస్తూ ఎప్పటిలాగానే అనేక వాగ్దానాలు చేశారు.

అందులో ముఖ్యంగా ప్రజల నిత్యజీవితావసర వస్తువులను ఇతోధికంగా ఉత్పత్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సమర్థవంతమైన ప్రభుత్వ పంపిణీ విధానాన్ని చేబడతామని అన్నారు.

సరిగా ఈ రెండు విషయాలలోనే ప్రభుత్వం వాగ్దానాలపై వాగ్దానాలు చేయడంతప్ప వాటిని అమలుజేయడం లేదు.

నిత్య జీవితావసర సరకుల ఉత్పత్తిని కాపాడాలని పెట్టుబడిదారీ వర్గాలు ముందగింపజేసి కృత్రిమ కొరతను కల్పించి ధరలను పెంచి అధిక లాభాలు తీస్తున్నారు. అందుకు ఉదాహరణలు ఎన్నైనా చెప్పవచ్చు. స్టాండర్డ్ క్లాత్ ఉత్పత్తిని పెంచడానికి మిల్లుల యజమానులు సిద్ధపడుతున్నారని వ్యయంగా ప్రధాన మంత్రి ఒప్పుకున్నారు. అదే విధంగా డాల్డా ఉత్పత్తి కావాలని ఆ ఫ్యాక్టరీల యజమానులు కుంటుపడుతున్న విషయం విదితమే. ఇదే విధంగా సబ్బులు, సిమెంటు వగైరా ఈ విధంగా ఉత్పత్తి నమ్మి చేస్తున్న యజమానులను ప్రభుత్వం ఏమి చేస్తుంది? వారి పరిశ్రమకు లొంగి వరసగా ఈసరకులన్నింటికీ ధరలు పెంచుతున్నదే కాని మూసివేసిన ఫ్యాక్టరీలను తెరిపించడానికిగాని లేక నిర్దేశిత ఉత్పత్తి ప్రమాణం మేరకు ఉత్పత్తిని పెంచేటట్లు చేయడంలోగాని ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. నమ్మి చేసినందుకు కార్మికులను శిక్షించడానికి దూకుడుగా ముందుకు వస్తున్నదే కాని "ఉత్పత్తి నమ్మి" చేస్తున్న స్వార్థపర వర్గాలపై అంతరంగిక భద్రతా చట్టం, తదితర చట్టాలను అమలుజరపడం లేదు.

ఇక ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తానన్న మాట నీటి మూటగా ఉన్నదేకాని అందులో యీ షణ్మాసం చిత్తశుద్ధి గోచరించడంలేదు.

గోధుమ టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకున్నామని అరకొరచర్యలు తీసుకున్నాము. ఈ స్వాములు, పళారీల వత్తిడికి లొంగి తెల్లబెండ ఎత్తారు. నేడు లక్షల టన్నుల గోధుమలు ప్రైవేటు వ్యాపారుల చేజిక్కాయి. వారు ధరలు పెంచివేశారు. ప్రభుత్వం కళ్ళప్పగించి చూస్తూ ప్రజలను అధిక్ష లాభార్జనపరులకు బలిచేస్తున్నదేకాని రంగంలోకి దిగి ఆ గోధుమనంతా వశపరచుకోటానికి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందించడానికి ముందుకు రాలేదు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకుంటామని 1969 బొంబాయి కాంగ్రెస్ మహాసభలో చేసిన వాగ్దానాన్ని యింతవరకు నెరవేర్చకుండా ఇప్పుడు లోక్‌సభలో ప్రధాన మంత్రి ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను పటిష్టవంతం చేస్తానని చెబితే ప్రజలు ఎలా నమ్మగల్గుతారు? గోధుమ, బియ్యం సంగతి ఇలాఉండగా మిగిలిన నిత్యజీవితావసర సరకులు, నూనెలు, పప్పులు, పంచదార మొదలైనవాటి టోకు వర్తకం స్వాధీనపరచుకోకుండా వాటిని ప్రజలకు న్యాయ ధరలకు ప్రభుత్వం ఎలా అందించ గల్గుతుంది?

ప్రైవేటు రంగం చేతులనుండి పంపిణీ వ్యవస్థను స్వాధీనపరచుకోనిదే ఈ కబుర్లు వలన పరిస్థితులు ఎంతమాత్రం మారవు. ధరలు పెరగక మానవు. దొంగ వ్యాపారం, దొంగ నిల్వలు కొనసాగక మానవు.

దొంగ వ్యాపారులను, అక్రమ నిల్వదారులను సామాజికంగా బహిష్కరించవలసిందిగా ప్రధాన మంత్రి ప్రజలకు చెబుతున్న "హితవు" అధిక ధరలతో చాలీచాలని జీతాలతో కడుపులు నిండక కోటానుకోట్ల పేద, మధ్యతరగతి ప్రజలను వేళాకోళం చేసినట్లుగా ఉంది. ప్రజల ఆహారాన్ని పిల్లల నాలడబ్బాలను, రహస్య గోడౌన్లలో దాచివేసిన వారిని సామాజికంగా బహిష్కరించమని కాదు. ఆ గోడౌన్లను బద్దలుకొట్టి ఆ దొంగ సరకును బైటకి తీయండని ప్రధాన మంత్రి ప్రజలకు చెప్పాలి. అందుకు ప్రభుత్వ యంత్రాంగాన్నంతా ప్రయోగించాలి.

వేతనాలను, అధిక ధరల అలవెన్సులను స్తంభింపజేసిన చర్యను ప్రధాని సమర్థించుకున్నారు. ఈ సందర్భంలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా అడిగిన ప్రశ్నకు ప్రధాని సమర్థవంతమైన సమాధానం ఇవ్వలేకపోయారు. నిత్యజీవితావసర సరకులు, ఆహార ధాన్యాలను ప్రభుత్వం ప్రజలకు చౌకగా సరఫరా చేస్తే శ్రామిక వర్గం అధిక వేతనాలు, అధిక డి. ఏ. లు కోరం పట్టుబట్టబోరని శ్రీ ఇంద్రజిత్ గుప్తా అన్నప్పుడు ప్రభుత్వం అందుకు ప్రయత్నించాలని అన్నారేకాని ఆ విధంగా పంపిణీ బాధ్యత వహిస్తున్నామని నిర్దిష్టంగా ప్రకటించలేదు.

కనుక ప్రభుత్వం పెంచితే ధరలు పెరుగుతాయన్న తమ సిద్ధాంతాన్ని ప్రధాని మళ్ళీ వల్లించారు. జాతీయం చేసిన బ్యాంకుల రుణాలు ఎందుకు అదుపులేకుండా పోయాయో ప్రధాని చెప్పలేదు.

ఒక్క సూటులో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలపై పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల పట్టును తొలగించే మౌలికమైన చర్యలను ప్రభుత్వం ఎంత మాత్రం సంసిద్ధం కాకుండా ఆచరణలో అయిష్టమైన కార్యవిధానాన్ని అవలంబించకుండా చర్విత చర్వణమైన వాగ్దానాలవల్ల ఒరిగేదేమీ లేదు.

శాసన మండలిలో సభా హక్కుల తీర్మానం

నీటి తీరువా రేటు పెంపుపై

హైదరాబాదు, జులై 25

నీటి తీరువా రేట్లు పెంపు సమస్యపై నేడు శాసనమండలిలో అన్ని ప్రతిపక్షాలకు చెందిన నాయకులు సభా హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

నేడు జీరో అవర్‌లో ఈ విషయాన్ని సభాధ్యక్షుని దృష్టికి శ్రీ వై. బి. రాజారావు తెచ్చారు. ఈ తీర్మానాన్ని అత్యవసరంగా అయన కోరారు.

ముఖ్యమంత్రితో చర్చించిన అనంతరం యీ తీర్మానాన్ని అనుమతింతుమని సభాధ్యక్షులు చెప్పారు.

కత్తిపోట్ల ఘటన

శాసనమండలిలో ప్రస్తావన

హైదరాబాద్, జులై 25

హైదరాబాదు నగరంలో కత్తిపోటు దాడులు మళ్ళీ ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు వచ్చిన వార్తలు శాసనమండలిలో ప్రస్తావనకు వచ్చాయి. శ్రీ యస్. జి. యస్. ఆచారి ప్రస్తావించారు. కార్పొరేషన్ పై పూర్తి అజమాయిషీని వెంటనే వదులుకోవాలని కోరారు. కార్పొరేషన్ పై "వెంటనే పళ్ళెరంలో" పెట్టి కపాడియా సోదరులకు అప్పగించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

రు. 26 కోట్ల పెట్టుబడులుగల ఈతరం పెరిగిన దుస్థితి లేదన్నారు. కనుక కపాడియా సోదరులకు అప్పగించకుండా చూడాలని ప్రధాన మంత్రికి అయన విజ్ఞప్తి చేశారు.

కార్పొరేషన్ పోర్టు ఎన్నికలకుగాను కపాడియా సోదరులు నిలబెట్టిన ముగ్గురు అభ్యర్థులు అనేక అవినీతి చర్యలకు పాల్పడినవారని అన్నారు. పోర్టు కైరక్టర్ పదవి పట్ల ఒక విదేశస్థుడు ఎందుకు అంత శ్రద్ధ ప్రదర్శిస్తున్నాడో తనకు అర్థంకావడం లేదని చెప్పారు.

ప్రభుత్వానికి కాస్త సమయం యివ్వకుండా ఎన్నికలు నిర్వహించడం, అప్పటికి 1 శాతం మాత్రంగా తక్కువపడినా, కంపెనీ పోటీగా పెట్టడం జరుగుతూవుంది. ఈ అభ్యర్థి మాటను అరికట్టటానికి సమర్థవంతమైన ప్రభుత్వచర్యలు తీసికోవలసిందేనని, రైతులు వాటికి బలికావడం జరుగుతోంది. ప్రభుత్వం సరఫరాచేసే ఎరువులు రైతులు అవసరాలను తీర్చడంలేదు. కనుక రైతాంగం తిరిగి బ్లాక్ మార్కెట్లపై ఆధారపడవలసివస్తోంది.

(వి. మీ.)

ఏలూరులో ప్రదర్శన

ఏలూరు, జులై 24

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆదేశానుసారం స్థానిక వైద్య ఉద్యోగులు ఈ దినం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ద్వారాలవద్ద ప్రదర్శన జరిపి అవరిచ్ఛిన్నతంగావున్న సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రభుత్వాధికారులు శ్రద్ధవహించడంలేదని, అందుకై నిరసన తెలియచేస్తున్నామని నినాదాలు చేశారు.

'ఇస్కో' స్వాధీన కాలపరిమితి పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 25

ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ స్వాధీనాన్ని మరొక మూడు సంవత్సరాల పొడిగింపుకు అనుమతి కోరుతూ నేడు రాజ్యసభలో ఉక్కు-గనులశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవ్య నిబంధన ప్రవేశపెట్టారు.

రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది.

1972 జులైలో రెండు సంవత్సరాల కాల పరిమితితో ప్రభుత్వం ఈ కంపెనీని స్వాధీనం చేసుకొన్నది.

కరవులవలిలో 40 మంది నిర్బంధం

అనంతపురం, జులై 25

అనంతపురంజిల్లా హిందూపురం తాలూకా కరవులవల్లి గ్రామానికి చెందిన ముగ్గురిని పై స్థానిక భూస్వాముల గూండాలు యీ నెల 20 న దాడి జరిపిన సంగతి పత్రికాంధ్ర పాఠకులు తెలిసివేదే. ఆ సందర్భంగా భూస్వాములకు చెందిన 40 మంది వ్యక్తులను నిర్బంధంలోకి తీసుకున్నట్లు పోలీసు సూపరింటెండెంటు సిద్ధిక్కుడ చెప్పారు. ఈ సమస్యపై దర్యాప్తు జరిపేందుకుగాను ఒక ప్రత్యేక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నియమించబడ్డారని, నుగారిలపై కాల్పులు జరగలేదని కూడా ఆయన చెప్పారు.

అనంతపురంలో హర్తాళ్ళ సమీక్ష

పార్టీ పోలిట్‌బ్యూరో అనంతపురంజిల్లా కార్యదర్శి నిర్బంధ నిర్బంధం విరమణగా అనంతపురంలో జులై 24 న హర్తాళ్ళు, బంగ్లాలు మూసివేయబడ్డాయి. హర్తాళ్ళలో పోలీసు విభాగం మాత్రం ఏమీ చేయకపోవడం గమనార్హం. సమ్మెలో సిబ్బంది యీ హర్తాళ్ళ ఎడలకు జరిగినదని తెలియదు.

చిన్నఫండ్ కంపెనీల రిజర్వులు స్వాధీనం

న్యూఢిల్లీ, జులై 25

పార్లమెంటు నడ్డ నిజాలను నిర్వహించిన ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ యం. ఎ. సుబ్బయ్య, రైతాంగం చిన్నతరహా వ్యవసాయదారులు తమ పంటలను అమ్మినప్పుడు వారికి చెల్లించవలసిన డబ్బు కొరకు ఏర్పాటుచేసిన రిజర్వులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కపాడియా సోదరులకు కేంద్రమంత్రుల మద్దతు

నేషనల్ రేయాన్ కంపెనీ వ్యవహారాలపై రాజ్యసభలో భూపేష్ విమర్శ

న్యూఢిల్లీ, జులై 25

కపాడియా సోదరులకు చెందిన నేషనల్ రేయాన్ కార్పొరేషన్‌ను ప్రజారంగ అనుకూల విధానాన్ని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా తీవ్రంగా విమర్శించారు.

కార్పొరేషన్‌లో తమ అధికారాన్ని పటిష్టపరిచేందుకు కపాడియా సోదరులు చేస్తున్న ప్రయత్నాలవల్ల ప్రభుత్వ స్థితి రిక్తం అయిందన్నారు.

జీరో అవర్‌లో శ్రీ భూపేష్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ నేషనల్ రేయాన్ కార్పొరేషన్ పై కొన్ని కోర్టులు యిచ్చిన తీర్పులు ప్రభుత్వ అనుకూలమని చెబుతున్నప్పటికీ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిందని ఆయన తెలియజేశారు. కార్పొరేషన్ పై పూర్తి అజమాయిషీని "వెంటనే పళ్ళెరంలో" పెట్టి కపాడియా సోదరులకు అప్పగించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు.

రు. 26 కోట్ల పెట్టుబడులుగల ఈతరం పెరిగి దుస్థితి లేదన్నారు. కనుక కపాడియా సోదరులకు అప్పగించకుండా చూడాలని ప్రధాన మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్పొరేషన్ పోర్టు ఎన్నికలకుగాను కపాడియా సోదరులు నిలబెట్టిన ముగ్గురు అభ్యర్థులు అనేక అవినీతి చర్యలకు పాల్పడినవారని అన్నారు. పోర్టు కైరక్టర్ పదవి పట్ల ఒక విదేశస్థుడు ఎందుకు అంత శ్రద్ధ ప్రదర్శిస్తున్నాడో తనకు అర్థంకావడం లేదని చెప్పారు.

ప్రభుత్వానికి కాస్త సమయం యివ్వకుండా ఎన్నికలు నిర్వహించడం, అప్పటికి 1 శాతం మాత్రంగా తక్కువపడినా, కంపెనీ పోటీగా పెట్టడం జరుగుతూవుంది. ఈ అభ్యర్థి మాటను అరికట్టటానికి సమర్థవంతమైన ప్రభుత్వచర్యలు తీసికోవలసిందేనని, రైతులు వాటికి బలికావడం జరుగుతోంది. ప్రభుత్వం సరఫరాచేసే ఎరువులు రైతుల అవసరాలను తీర్చడంలేదు. కనుక రైతాంగం తిరిగి బ్లాక్ మార్కెట్లపై ఆధారపడవలసివస్తోంది.

(వి. మీ.)

అదిలాబాదు జిల్లా సహకార సొసైటీ ఎన్నికలు

సుమ్మిడిపరం, జులై 18

ఆదివారపుపేట శ్రీ శివబాలయోగి మహారాజ్ సహకార సొసైటీ నూతన పాలకవర్గపు ఎన్నికలు జూన్ 29 న జరిగిన సర్వసభ్యసమావేశంలో జరిగాయి. శ్రీ యు. యు. అల్లోక్ జాతీయ కార్యదర్శి అధ్యక్షులుగాను, మూలా సత్తిరావు ఉపాధ్యక్షులుగాను, దిరక సుబ్బారావు అల్లోక పుల్లయ్య, మాడా భద్రయ్య, గొడ్డం బాపయ్య, అలిశ రామారావు డైరెక్టర్లుగాను ఎన్నికైనారు.

కవాంయోగి చేనేత సొసైటీ ప్రస్తుతం 135 మగ్గాలతో నడిపిస్తోంది. ఎన్నికల కార్యక్రమాన్ని శ్రీ వి. వెంకట్రావు (కోఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్) నిర్వహించారు.

పాదిలి తాలూకా యువజన మహాసభ

పాదిలి, జులై 19

ప్రకాశం జిల్లా పాదిలి తాలూకా యువజన మహాసభ యీనెల 11వ తేదీ పాదిలిలో జరిగింది. తాలూకా వ్యాప్తంగా 120 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా యువజన మహిళా కార్యకర్త కుమారి కె. రత్నకుమారి జెండా ఆవిష్కరణ చేశారు. మహాసభకు శ్రీయుతులు జి. బ్రహ్మం, పి. కోటయ్య, యస్. కోటేశ్వరరావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పాదిలి పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ యస్. కాశిరెడ్డి మహాసభను ప్రారంభించారు. రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు శ్రీ వై. పురుషోత్తం, తాలూకా ఉపాధ్యాయనాయకులు శ్రీ యస్. మీరా మహాసభలో తమవంతేలాంటివారు. జిల్లా యువజన నాయకులు శ్రీ ఎ. తిరుపతిరెడ్డి, వై. వి. కనకరావు, పి. నారాయణరావు, యం. సి. నారాయణరెడ్డి ఉపన్యసించారు. శ్రీ యస్. వి. నారాయణరెడ్డి (ప్రత్యేకపిట్టల కార్యదర్శి, రిటైర్డు ఉద్యోగుల సంఘం) ఆమోదించబడింది. సత్వరమే నాగార్జునసాగర్ నీటిని మెట్ట తాలూకాకు తరలించాలని, కృష్ణా-పెన్నా లింకింగ్ తాలూకాలోని గ్రామాలనుండి త్రాగునీటి పథకం చేయాలని, పాదిలిలో కాలేజీ స్థాపించాలని మహాసభ తీర్మానించింది. శ్రీయుతులు యస్. వి. నారాయణరెడ్డి అధ్యక్షులుగా, యస్. కోటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, పి. కోటయ్య ప్రధాన కార్యదర్శిగా, జి. బ్రహ్మం సహాయ కార్యదర్శులుగా, మరో 15 మందితో నూతన కార్యవర్గాన్ని మహాసభ ఎన్నుకొంది.

జూపాడు రులకు జరిమానా

విజయవాడ, జులై 15

24 మంది జూపాడులకు నాల్గవ అదనపు జిల్లాన్యాయ మేజిస్ట్రేట్ శ్రీ యం. ఎ. సుబ్బారెడ్డి పన్నెండు నెలల జైలు శిక్ష విధించారు. జరిమానా రూ. 2,750 అపరాధ విధించారు.

సర్కిల్ యస్ఐ పెద్దకొర్రి శ్రీ యం. వెంకటరత్నారెడ్డి జూపాడుపై దాడులు చేశారు. జూపాడులపై దాడి జరిపిన సందర్భంలో రు. 2,100 తగిలు స్వాధీనం చేసుకున్నారు.

కార్పొరేషన్ ప్రత్యేకాధికారులు

యురేనియం దొంగరవాణా

న్యూఢిల్లీ, జులై 25

ఇటీవల కలకత్తాలో స్వాధీనం చేసుకొన్న 'పాండవదాంగం' రేడియో ధార్మిక పరీక్ష జరపగా బాటరీ పేర్కొనదగినంతగా యురేనియం ఉన్నట్లు నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో హోం వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఇలా చెప్పుతూ పశ్చిమలో స్వాధీనం చేసుకొన్న 'పనుపురంగుబిడి'లో కూడా కొంత మేరకు యురేనియం వున్నట్లు తెలిందని తెలిపారు.

దీనిపై పోలీసులు సి.బి.ఐ దర్యాప్తు జరపవలసి కోరినట్లు అయన తెలిపారు.

బెల్లారి రాకెట్ గ్రామం అనగా అరిసాయిని తెలిపారు.

ఒక పోలీసు కానిస్టేబుల్, జూనియర్ పర్యవేక్షకుల సముదాయపరిశ్రమ చెందిన మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

కలకత్తాలో జూన్ 26 న మరో 5 గురిని అరెస్టు చేసినట్లు, ఆ తర్వాత మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

కలకత్తాలో జూన్ 26 న మరో 5 గురిని అరెస్టు చేసినట్లు, ఆ తర్వాత మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

ఆవుపాలకు తోడే వడిచే నాకలు

అవుపాలకు తోడే వడిచే బాడిక్య నాకలు, నాకా సలాపకే చెందిన నాకలు ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం ఎంపికచేస్తున్నదని నేడు లోక్‌సభలో రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం తెలియచేశారు.

అయితే ప్రజా క్షేమం దృష్ట్యా వివరాలను తెలియచేయడానికి అయన నిరాకరించారు.

సరోక ప్రశ్నకు సమాధానంగా నాకా దళగస్తీ ఏర్పాటును నిరాకరించే విషయం పరిశీలనలో వుందని తెల్పారు.

యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్ల విషయంలో వివిధ రకాలను దేశంలో నిర్మించడాన్ని పోత్సహించడం ప్రభుత్వ ఏర్పాటని తెల్పారు.

రక్షణ అవసరాల్లో దేశం స్వయం సమృద్ధిగా వుందని అన్నారు.

జాతీయ రహదారుల పెంపుదల

దేశంలోని అన్ని జాతీయ రహదారులను రెండుగాను అంతకుమించి విస్తరించాలని, ఒక మార్గంలో రాకపోకలకు యిబ్బందిపడకుండా ప్రత్యామ్నాయంగా రెండో మార్గాన్ని వినియోగించుకోనే అవకాశం కల్పించాలని ప్రయత్నం చేస్తున్నామని నేడు రాజ్యసభలో నౌకాయాన మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి తెలియజేశారు.

రోడ్ల అభివృద్ధికి ఎక్కువ విధులను కేటాయించాలని తమ మంత్రిత్వ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

మధ్యప్రదేశ్‌లోని ధోలి సూర్ వద్ద జాతీయ రహదారిపైవున్న వాంతతి వంతెన దెబ్బతినడంతో రాకపోకలు నిలిచిపోయిన విషయమై శ్రీ క్యామరీ లాల్‌గుప్తా సభలో ఎదుగుతూ ప్రవేశపెట్టిన సావదాన తీర్మానానికి మంత్రి సమాధానం చెబుతూ ఆ వంతెనను బాగుచేయడంగాని లేక కొత్త వంతెన కట్టడంగాని జరుగుతుందని తెల్పారు.

విజయవాడలో నిషేధాజ్ఞలు

విజయవాడ, జులై 25

పోలీసు చట్టం సెక్షన్ 30 క్రింద 10 రోజులపాటు నిషేధాజ్ఞలను విధిస్తూ డి. ఎస్. పి. శ్రీ వి. రామచంద్రుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ నిషేధాజ్ఞలు రోజూ సాయంత్రం 6 గంటల నుండి ఆగస్టు 6 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయి. దరిదాపులు జరపవలసినవారు ముందుగా అనుమతి పొందాలి.

కార్పొరేషన్ ప్రత్యేకాధికారులు

తిమ్మాపురం ఫిర్కా వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం

కాకినాడ, జులై 21

తూర్పుగోదావరిజిల్లా, కాకినాడ తాలూకా తిమ్మాపురం ఫిర్కా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం తిమ్మాపురంలో జులై 18 న తేదీన జరిగింది. 7 గ్రామాలనుండే 80 మంది పాల్గొన్నారు. ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ భూపతి వెంకటనర్సయ్య సభలో ప్రసంగిస్తూ కూలీరేట్లు పెంచడం కోరుట, దళిత సమస్యలను వ్యతిరేకంగాను, పోడుకోసం కోరుట వ్యవసాయ కార్మికులు సంఘంగా పోరాడాలని చెప్పారు.

గ్రామాలనుండి వచ్చిన ప్రతినిధులు తమ తమ గ్రామాలలో వున్న కూలిరేట్లు, కూలిల దయనీయ పరిస్థితులను వివరించారు. అనంతరం ఈ దిగువ తీర్మానాలు ఆమోదించారు.

1. కనీస కూలి రోజుకు రు. 7.10 రూపాయలుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం తనిఖీ చేయడం నిర్ణయించాలి.

పిర్కాలో యిప్పుడిస్తున్న కూలిరేట్లను దృష్టిలో వుంచుకొని గ్రామాలలో కూలీలకు 6/- రూపాయలు కూలిరేట్లు పొందించుకొనుటకు పోరాడాలని, రైతాంగం పద్దు రాయబారాలు వెళ్ళాలని నిర్ణయించబడింది.

తిమ్మాపురం, కూలీలను, ముఖ్యంగా హరిజనులను సమర్థిస్తే సి. ఆర్. పి. స్థానిక ఘర్షణలు, కూలీలపైన, చిన్న రైతాంగంపైన చేస్తున్న నిర్బంధాన్ని నిరసిస్తూ, తిమ్మాపురం కూలీలకు అన్ని విధాల సహకారం చేయాలని, వారి సంఘాన్ని సంఘటితం చేయాలని తీర్మానించారు.

గ్రామాలలో వెంటనే పౌరహక్కుల పెట్టాలి.

పెదగోపతిలో రైతుపై దాడి

ఒంగోలు, జులై 20

ఒంగోలు తాలూకా పెదగోపతి గ్రామానికి చెందిన శ్రీ రిక్వా సామయ్య అనే రైతు యీ నెల 6, వ తేదీన పశువులు పొలానికి వెళ్ళవస్తుండగా, నడి ఊరిలో పట్టుకొని కర్రతో వెంకయ్య మొదలైన కొందరు స్థానిక కాంగ్రెస్ ముఠాకు చెందినవారు కర్రలతో దాడిచేసి విపరీతంగా కొట్టారు. ప్రమాదకర పరిస్థితిలో శ్రీ సామయ్యను ఒంగోలు ఆస్పత్రిలో చేర్చారు. తనిఖీకై పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ కేసు దర్యాప్తు జరుపుతున్నారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

సామయ్య గ్రామంలో మంచి రైతుగా పేరుతున్నారు. ఆయనపై జరిగిన అమానుష దాడిని గ్రామ ప్రజలు ఖండిస్తున్నారు. (వి. మీ.)

బయ్యవరంలో యువజన సంఘం స్థాపన

బయ్యవరం, జులై 19

విశాఖపట్నంజిల్లా, నర్సీపట్నం తాలూకా బయ్యవరంలో యువకుల సమావేశం జూన్ 28 న తేదీన జరిగింది. జిల్లాకమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ కోమాకుల నారాయణమూర్తి, తాలూకా యువజన నాయకులు శ్రీ వై. మాకిరెడ్డి హాజరై యువజన సంఘం ప్రాధాన్యత వివరించారు.

అనంతరం శ్రీయుతులు వంటలాకులపత్యం నారాయణ అధ్యక్షుడుగా, అమిరెడ్డి సీతారామమూర్తి ఉపాధ్యక్షుడుగా, సంగంపల్లి జాతప్పయి కార్యదర్శిగా, లాలం వెంకట రమణ సహాయ కార్యదర్శిగా, వంటాకుల సూరిబాబు కోశాధికారిగా, మరో 9 మంది సభ్యులతో గ్రామ కమిటీ ఎన్నుకున్నారు.

ప్రకాశంజిల్లా కలెక్టర్‌కు మెమోరాండం

కనిగిరి, జులై 18

ప్రకాశంజిల్లా కలెక్టర్ తనకు 16 వ తేదీన కనిగిరి నియోజకవర్గంలో తాలూకా కమ్యూనిస్టు సమితికి సభ్యత్వ పార్టీ సమితికి చెందిన ప్రదేశ్ యూనియన్లకు చెందిన 200 మందితో తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వై. నరసింహారెడ్డి జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులపై రిపోర్టు యిచ్చారు. అంతకుముందు సంఘం నరసింహారెడ్డి మరణానికి సంతాపం తెలిపారు.

జరిగిన కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ నంద్యాల నాగేశ్వరరావును "అర్థరాత్రి లేపి" పనిచేసినందుకు అరెస్టు చేసినట్లు తెలిపారు.

కృష్ణా జిల్లాలో రామచంద్రపురం పరిధిలో పడే పిడుగా కృష్ణాజిల్లా ప్రాంతీయుడు మహాకార్యదర్శి సాధిక ప్రాతిపదికగా రూపొందించాలి.

దాకోరిండి ప్రాంతపు సమస్యపై కొలువ త్రవ్వి పత్తికొండ, ఆదోని, ఆలూరు తాలూకాలను నీరు అందించే సమస్యను ఆమోదిస్తారు.

తక్షణమే రైతులకు సహాయంలో కార్యరూపపై ఎరువులు ఇవ్వడంలేదని, జూన్ ఒకటికే పూర్తయినప్పటికీ యిప్పటికీ పత్తి విత్తనాలు అమ్మినప్పుడు ప్రభుత్వ నిర్ణయాన్ని కాలదన్ని, కొత్తరకపు అమ్మకాన్ని ఉల్లంఘిస్తే, అదనంగా సమాలు వసూలు చేసిన పైకం రైతులకు తిరిగి ఇస్తామని చెప్పారు.

పత్తికొండ తాలూకాలో రెవిన్యూ, భూమి సమస్యలు, క్రెడిట్ సొసైటీ అవకతవకలు, అక్రమంగా చేస్తున్న అప్పులు జరుపుతారు.

దొర డివిజన్ద్వారా ప్రజా కమిటీల అధ్యక్షుడు ప్రజలకు ఆహారధాన్యాలు, వస్త్రాలు, పశువులు, పశుగ్రాసాలు, ముఖ్యగుడ్డలను ప్రజలకు అందించాలి.

తిమ్మాపురం ఫిర్కా వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం

కాకినాడ, జులై 21

తూర్పుగోదావరిజిల్లా, కాకినాడ తాలూకా తిమ్మాపురం ఫిర్కా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం తిమ్మాపురంలో జులై 18 వ తేదీన జరిగింది. 7 గ్రామాలనుండే 80 మంది పాల్గొన్నారు. ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ భూపతి వెంకటనర్సయ్య సభలో ప్రసంగిస్తూ కూలీరేట్లు పెంచడం కోరుట, దళిత సమస్యలను వ్యతిరేకంగాను, పోడుకోసం కోరుట వ్యవసాయ కార్మికులు సంఘంగా పోరాడాలని చెప్పారు.

గ్రామాలనుండి వచ్చిన ప్రతినిధులు తమ తమ గ్రామాలలో వున్న కూలిరేట్లు, కూలిల దయనీయ పరిస్థితులను వివరించారు. అనంతరం ఈ దిగువ తీర్మానాలు ఆమోదించారు.

1. కనీస కూలి రోజుకు రు. 7.10 రూపాయలుగా నిర్ణయిస్తూ ప్రభుత్వం తనిఖీ చేయడం నిర్ణయించాలి.

పిర్కాలో యిప్పుడిస్తున్న కూలిరేట్లను దృష్టిలో వుంచుకొని గ్రామాలలో కూలీలకు 6/- రూపాయలు కూలిరేట్లు పొందించుకొనుటకు పోరాడాలని, రైతాంగం పద్దు రాయబారాలు వెళ్ళాలని నిర్ణయించబడింది.

తిమ్మాపురం, కూలీలను, ముఖ్యంగా హరిజనులను సమర్థిస్తే సి. ఆర్. పి. స్థానిక ఘర్షణలు, కూలీలపైన, చిన్న రైతాంగంపైన చేస్తున్న నిర్బంధాన్ని నిరసిస్తూ, తిమ్మాపురం కూలీలకు అన్ని విధాల సహకారం చేయాలని, వారి సంఘాన్ని సంఘటితం ప్రకటిస్తూ తీర్మానించారు.

గ్రామాలలో వెంటనే పౌరహక్కుల పెట్టాలి.

ఇథియోపియా సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికలు

ఇథియోపియా, జులై 2

అడ్డుంకుల్లో ఇథియోపియా అర్బన్ బ్యాంకు సహకార సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి.

అధ్యక్షులు శ్రీ కుమార్ లక్ష్మీనరసింహం ఉపాధ్యక్షులు: శ్రీ అయ్యలసోమయాజుల, కోశాధికారి, శ్రీ తి. సుబ్బారావు వై. రెడ్డెప్పా శ్రీయుతులు వి. లక్ష్మీనారాయణ యం. పార్థసారథి, స్వామిరెడ్డి మామిడ్యా, ఎ. కిరణ్‌మూర్తి ఎన్నికయ్యారు.

ఎన్నికలు శ్రీ యం. రామకృష్ణారావు (కోఆపరేటివ్ ఇన్స్పెక్టర్) ఆధ్వర్యంలో జరుగుతాయి.

ప్రపంచ వార్తలు

బూర్గెంకోమాక్స్‌విల్ (మొజాంబిక్) జులై 26

మొజాంబిక్ లోని పోర్చుగీస్ గవర్నర్ జనరల్ సోర్సా డిమెలో, మంత్రివర్గ సభ్యులతోపాటు నిన్న రాజీనామాచేశారు.

* * *

పారిస్, జులై 26

ఈ ఏడాది అణు ప్రేలుళ్ళ తర్వాత ఇక వా

నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తి పెంపుకు చర్యలు

లోక్‌సభలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 26

ముతకరకం, మధ్యరకం వస్త్రాల ఉత్పత్తి పెంపు, సమర్థవంతమైన ప్రభుత్వ పంపిణీ విధానం రవాణా, విద్యుత్ రంగాలలో లోపాల తొలగింపు, నిమింబు, ఉక్కు వంటి అదనపు ముడిసరుకులు, వినియోగంలో క్రమశిక్షణతో పాటు నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తి పెంపుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

అనిశ్చిత పరిస్థితి పై మూడు గంటల పాటు జరిగిన చర్చకు శ్రీమతి గాంధీ సమాధానం చెప్పుతూ అహోరాత్రాలు ఉత్పత్తి పెంచటానికి చర్యలు తీసుకోవలసిందిగా, దేశంలో లభ్యంకాకుండే వాటికి తోడుగా తగినన్ని అహోరాత్రాలను దిగుమతి చేసుకోవలసిన పిల్లలు చేశామని చెప్పారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న, తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ పై విధంగా తెలిపారు.

అయితే ఏ మాత్రం అహోరాత్రాలను పెంచుతామని చేసుకోమన్నటి, ప్రధాని తెలియజేశారు. ఈ విషయాన్ని వెల్లడించి చప్పట్లు అయితే, అని పట్టా వ్యాపారులు వినియోగించుకోగలరని ఆమె తెలిపారు.

దేశంలో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వున్నప్పటికీ, స్వాతంత్ర్యానంతరం దేశం తనదైనట్టుగా ఎదుర్కొనలేదని అన్నారు. అయితే ప్రస్తుత క్లిష్టపరిస్థితిని తక్కువగా అంచనా వేయజాలకపోగానీ, లేదా నిరాశ్యతలను సమర్థించటానికిగానీ ప్రభుత్వం ప్రయత్నించలేదని అన్నారు.

దేశంలో ఏమిజరిగినా, దానికి బాధ్యత తనదేనన్నట్టు ప్రతిపక్షాలవారు వ్యవహరించటం సమంజసం కాదని అన్నారు.

ఆమె ప్రభుత్వం చొరవగా వరకరా చేయగలిగినట్లయితే గ్రామీణవర్గం తప్పకోసం నడుంబట్టలేదని అన్నారు.

శ్రీమతి గాంధీ తన ప్రసంగాన్నిశాసనాగిస్తూ ఇందుకోసం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. కనుపుభత్యం పెంపు ధరల పెరుగుదలకు దోహదం చేస్తుందని ప్రధాని అనగానే ప్రతిపక్ష సభ్యులు "లేదు లేదు" అన్నారు.

ధరలను ప్రభుత్వం ఏ మేరకు అదుపు చేయగలిగింది? అన్న విషయం పై కాలరంగంలోనున్న అనేకమంది ప్రజల ప్రయోజనాలు ఆధారపడి వున్నాయని ప్రధాని అన్నారు. ఈ సమస్యను నాలుగు టాపికి ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యలను ఉద్దేశించగలిగాయని అన్నారు.

సామాజిక బహిష్కరణ

దొంగ వ్యాపారులను, ఎన్నుల ఎగవేత దారులను, అక్రమ విద్యాదారులను సామాజికంగా బహిష్కరించాలని ప్రధాని ప్రజలను కోరారు.

వాణిజ్య రంగానికి భ్యాంకులు మంజూరు చేసే రుణాలపై గట్టి నిఘా పుంచేందుకు తీసుకోబడుతున్న చర్యలను వివరిస్తూ, బ్యాంకులలోని పెద్దపెద్ద ఎకౌంట్లను క్షుణ్ణంగా పరిశీలించేందుకు రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నదని అన్నారు. ఈ చర్యవల్ల గుప్తధనం పెరిగిపోకుండా నిరోధించబడగలదని అన్నారు.

దేశంలో ఎడుపుల ఉత్పత్తి పెంచటానికి, విదేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. కొరతవల్లనే గుప్తధనం పెరగటానికి కారణమని గుప్తధనాన్ని నిరోధించటానికి పుష్కలత పెంచడం, కొరతకు కారణమైన స్వార్థపరవర్గాలను తొలగించడం మార్గమని అన్నారు.

జాతీ విధానాన్ని కొంతమంది మంత్రులు తూర్పొందిస్తున్నారని, కొంత కోటా మేరకు ముడిరకం, మధ్యరకం వస్త్రాలను మిల్లులు అనివార్యంగా ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రతిపక్ష సభ్యుల విమర్శ

అంతకుముందు చర్చలో సి. కె. డి. సభ్యులు శ్రీ జ్ఞానేశ్వరముత్రా పార్లమెంటు కంపెనీలు సమరకు లాభాలు ఆర్జించకుచ్చు అనే విషయంపై ప్రభుత్వం అదనపు సూత్రాలను ప్రకటించాలని అన్నారు. ప్రతిపక్షపార్టీ అయిన సీపీఐ పార్టీ ప్రభుత్వాన్ని అవిశ్వాసానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ పాలిస్తు సంస్థలను పెంచిపోషిస్తున్నదని అన్నారు.

ద్రవ్యోల్బణం పెరుగుదలకు, విదేశీ ద్యోగానికి దరకు పెరుగుదలకు, దేశంలోని పలు ప్రాంతాలలో శాంతిభద్రతల క్షీణించటానికి ప్రభుత్వమే కారణమని అన్నారు. డి.యం.కె. సభ్యులు శ్రీ కె. మనోహరన్ విమర్శించారు. పెద్దనోట్ల చలామణి రద్దు చేయకుండా గుప్తధనం సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేదని అన్నారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ యస్. పి. గోస్వామి ప్రసంగిస్తూ ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని చెప్పుకున్నారు.

సిండికేటు సభ్యులు శ్రీ యస్. యస్. మిశ్రా మాట్లాడుతూ దేశాన్ని "పోలీసు రాజ్యంగా" ప్రభుత్వం దిగజార్చిందని అన్నారు. దీనిలోనే పోలీసు కాల మినహా మరే శాఖ పనిచేయడం లేదని అన్నారు.

తన వందర్భంగా సభ్యులు చేసిన విమర్శలపై పార్లమెంటు కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు.

కాంగ్రెస్ సభ్యులు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు మాట్లాడుతూ ద్రవ్య పరపతి కంటే వేగంగా ధరలు పెరుగుతున్నాయని అన్నారు. ఇటువంటి సమస్యను దేశం ఎదుర్కోవటం ఇదే ప్రథమమని అన్నారు.

ఈ పరిస్థితిని గుర్తించి ప్రభుత్వం ద్రవ్యోల్బణను అరికట్టేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. పుష్కలత పెంచటం, గుప్తధనాన్ని అరికట్టడం ద్వారా మాత్రమే ద్రవ్యోల్బణను అరికట్టగలమని చెప్పారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఉన్నికృష్ణన్ ప్రసంగిస్తూ గ్రామీణరాష్ట్రవర్గాల పై పన్నులు విధించాలని కోరారు.

ప్రజాతంత్ర వ్యవస్థకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విద్రోహం చేస్తున్నారని విమర్శించారు.

చర్చకు ప్రధాన మంత్రి సమాధానం ఇచ్చిన అనంతరం అవిశ్వాస తీర్మానాన్ని సభ తిరస్కరించింది తీర్మానానికి అనుకూలంగా 61 ఓట్లు వ్యతిరేకంగా 294 ఓట్లు పడ్డాయి.

పాల ధర తగ్గింపు

విజయవాడ, జూలై 26

తనెల 27 నుండి విజయవాడ, గుంటూరు, గుడివాడ, ఏలూరు, మచిలీపట్నం, తెనాలి, మంగళగిరిలలో పాల ధర లీటరు రు. 1.06 పైసలు అంటుండని పాల ప్యాకర్లు జనరల్ మేనేజరు (శ్రీ కె. రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ పాలలో నీళ్ళాలం కొవ్వు ఉండని ఒక లీటరు 78 పైసలుండుంది వెండి రంగులో ఉన్న అల్యూమినియం మూతలుం కూడా.

హాస్టల్ సౌకర్యాల రద్దు నిర్ణయం

విద్యార్థి నాయకుల ఖండన

హైదరాబాద్ జూలై 26

షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన విద్యార్థులకు సాంఘిక సంక్షేమ కాలేజి హాస్టళ్ళ సౌకర్యాలను రద్దు చేయాలనే ప్రభుత్వ నిర్ణయం మొత్తం విద్యార్థి లోకానికి విస్మయం కలిగించిందని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థి యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆదిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.

ఇరవై హాస్టళ్ళలో చేరడానికి విరికి ఒక్కొక్కరికి రు. 80 లు ఇస్తామని దానికి మేము ఒప్పుకోము. ఎందుకంటే ఇతర హాస్టళ్ళలో మెస్ ఖర్చులకే రు.120లు అవుతుందని వారన్నారు.

ఈ పరిస్థితులలో ఇటువంటి చర్యలు సహించబడవని వెంటనే వారికికూడా హాస్టల్ సౌకర్యాలు పునరుద్ధరించాలని పై రెండు విద్యార్థి సంఘాలు ప్రభుత్వానికి హెచ్చరిక చేశాయి. డార్మెటరీ రద్దులు రు. 95 లకు పెంచాలని కూడా వారు కోరారు.

కోరం లేక శాసన మండలి వాయిదా

హైదరాబాదు, జూలై 26

40 నిమిషాలపాటు వేచివున్నప్పటికీ నేటి సాయంత్రం కోరం లేక శాసనమండలి వాయిదా పడింది.

నేటి సాయంత్రం 5 గంటలకు సభ సమావేశమైనప్పుడు అధ్యక్షులు శ్రీముక్కర్జీ షా, కాంగ్రెస్ విప్ శ్రీ పాండుఆనందం, సభాపక్ష సభ్యులు శ్రీ వెంకటేశ్వరరావు మాత్రమే హాజరయ్యారు. సభలో బిలుకు ప్రవేశపెట్టవలసిన ముగ్గురిలో మంత్రి శ్రీ బల్లా సుబ్బారాయుడు కూడా సభకు రాలేదు.

తరువాత అధ్యక్షులు శ్రీ యస్. వెంకట సుబ్బయ్య సభను పన్నెండు గంటలవరకు వాయిదా వేశారు.

తిరిగి సభ గం 5.40 నిమిషాలకు సమావేశమైంది. మంత్రులో సహా 5 మంది కాంగ్రెస్ సభ్యులు మాత్రమే సభకు హాజరయ్యారు. మంత్రి విజ్ఞప్తి మేరకు సభాధ్యక్షులు సభను రేపు ఉదయం 10½ గంటల వరకు వాయిదా వేశారు.

తరువాత ప్రతిపక్ష నాయకులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, శ్రీ వి. పి. రామారావారి సభకు గైరహాజరవటంపై వివరణలవారికి వివరిస్తూ, కాంగ్రెస్ సభ్యులు పెద్ద మెజారిటీలో వున్నందున బిల్లు ప్రవేశపెట్టేందుకు అవసరమైన కోరంను మేము సమకూర్చలేకపోయాము అని అన్నారు.

సభా కార్యక్రమాలకు అడ్డుపడ్డట్లు కాంగ్రెస్ సభ్యులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని సహించలేక చేసేందుకుగాను మేము సభలో ప్రవేశించలేదు అని వారు చెప్పారు.

సభ దగ్గరకు 10 మంది ప్రతిపక్ష సభ్యులు వచ్చినా హాలులోకి వారు ప్రవేశించలేదు. శ్రీయుతులు కనకరత్న నాగయ్య (కమ్యూ), కె. యజ్ఞనారాయణ, యస్. యస్. రాజు, వి. రామారావు, ఏ. వి. తిరుపతిరావు (జన) వి. వి. రామారావారు, యం. బాలకృష్ణమ్మ, డి, శివరామరాజు, సింగరాజు రామకృష్ణయ్య, రామప్రతిమ్మం (టిడిపి) సభవద్దకు వచ్చారు.

సభాకమిటీ ఏర్పాటుకు మంత్రి తిరస్కృతి

హైదరాబాదు, జూలై 25

హైదరాబాద్ కార్పొరేషన్‌లో అవినీతి, యితర అవకతవకలపై శాసనమండలి సభ్యులతో సభా కమిటీని వేయాలని నేటి శాసన మండలిలో ప్రతిపక్షాల సభ్యులు ఎంతగా ఒత్తిడి చేసినప్పటికీ మంత్రి శ్రీ బల్లా సుబ్బారాయుడు అంగీకరించలేదు.

హైదరాబాద్ కార్పొరేషన్ సవరణ బిల్లును సభ నేడు ఆమోదించింది.

శ్రీ రామారావు (జనసంఘ్) మాట్లాడుతూ నగరంలో ఇంకొకరిని ప్రాంతాలుచేస్తూంది, నగర పరిమితులను పెంచాలని కోరారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర ప్రసంగిస్తూ దాదాపు 6 సంవత్సరాలుగా అధికారులే ఈ నగరాన్ని పాలిస్తున్నారని, అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారని విమర్శించారు.

కార్పొరేషన్ ఎన్నికలలో నేడు నేడు పెద్దలలో వేసే పద్ధతి ఇంకా కొనసాగించాలన్ని అయన విమర్శించారు. ఆ సందర్భంలో మంత్రి సుబ్బారాయుడు కోపం కల్పించుకుంటూ "గుర్తు" వేసే పద్ధతి అమలుపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలియపరిచారు.

మంత్రి చర్చకు సమాధానమిస్తూ శాసన సభ, శాసనమండలి సభ్యులుకూడా ఎన్నికల అవినీతియా సభ్యులుగా కార్పొరేషన్ సమావేశాలకు హాజరు కావడానికి లేదు అనే కారణం ఉన్నదని దృష్టాంత అవినీతిని నిర్మూలించేందుకు కృషి చేయవచ్చునని అన్నారు. కార్పొరేషన్ సంగతి చూసినట్లే అధికారులను, అధికారులను యితర ప్రాంతాలకు బదిలీచేసే అవకాశం లేకపోయిందన్నారు.

నగరంలో కొత్త ప్రాంతాలనుకూడా కార్పొరేషన్ పరిధిలోకి తేవాలనిర్ణయించినట్లు, అయితే ఎన్నికలను నిర్వహించడంలో దానికి సంబంధం లేకుండా చూస్తామని, లేకపోతే కార్పొరేషన్ ఎన్నికలు లిటిగేషన్‌లోనడే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఇవేరకి 1 నుండి కార్పొరేషన్‌కు కొత్త పాలక సమితి నిర్వహించుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు

అనంతరం సభ మూడవాజీ ఓటుతో బిల్లును ఆమోదించింది.

సైప్రస్‌లో శాంతికి సమిష్టి కృషి: గ్రీస్, టర్కీ, బిటన్ నిర్ణయం

జెనీవా, జూలై 26

సైప్రస్‌లో శాంతి స్థాపనకై ఐ. రా. స. చేస్తున్న యత్నాలకు తోడ్పడాలనీ, కాల్పుల విరమణను పటిష్టం చేయాలనీ, గ్రీస్, టర్కీ, బ్రిటన్ విదేశాంగ మంత్రులు నేడు యిక్కడ నిర్ణయించారు.

టర్కీ, బ్రిటన్, గ్రీస్ విదేశాంగ మంత్రులు నిన్న యిక్కడ సైప్రస్ సమస్యపై లాంఛనప్రాయంగా చర్చలు ప్రారంభించారు.

బ్రిటన్ విదేశాంగమంత్రి జేమ్స్‌కాలాగన్ మొదట టర్కీ విదేశాంగమంత్రి టురాన్ గూన్‌సే తో చర్చించారు. అమెరికా, సోవియట్ ఎరిశీలకులను నేరుగా కలుసుకున్నారు.

గ్రీస్ విదేశాంగమంత్రి జార్జి మావ్రోస్‌తో కూడా కాలాగన్ సంప్రదించాడు. కాల్పుల విరమణను టర్కీ ఉల్లంఘిస్తున్నదని యిక్కడికి వచ్చినవెంటనే మావ్రోస్ ఆరోపించాడు.

వారిద్రాత్మకమైన సానాతాతి సమితి కౌన్సిల్ ఛాంబర్‌లో మూడుదేశాల ప్రతినిధి వర్గాలు కలుసుకున్నాయి.

డోలాయమానంగా ఉన్న సైప్రస్ భవితవ్యం

సైప్రస్ భవిష్యత్ గురించి ఎటూ చెప్పలేని పరిస్థితి కనబడుతోంది.

సమకారియోస్‌ను అధ్యక్షుడుగా గుర్తిస్తామని గ్రీస్ మాజీ ప్రభుత్వం చెప్పింది. ప్రస్తుత సైప్రస్ అధ్యక్షుడు క్లెరిడిస్ ఒకప్పుడు సమకారియోస్ అనుయాయుడే అయితే అయన ప్రస్తుత వైఖరి ఎమిటో స్పష్టంగా తెలియడంలేదు. పైగా సైప్రస్‌లో పైనికి కుట్ర జరగకముందున్న పరిస్థితి మళ్ళీ పునరుద్ధరించడం (అంటే మకారియోస్ అధికారంలోకి రావడం) ఎన్నిటికి జరగదో దని టర్కీ చెప్పడంతో యింకా గందరగోళం ఏర్పడింది.

సైప్రస్‌లోని గ్రీక్, టర్కిష్ జాతీయుల మధ్య విభజనను శాశ్వతంచేసే అక్కడ ఫెడరేషన్ ఏర్పడాలని టర్కీ గట్టిగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సైప్రస్ విభజనమాగని. ఫెడరేషన్ ఏర్పాటులో ఒప్పుకొనే సమస్యేలేదు గ్రీస్ విదేశాంగమంత్రి మావ్రోస్ నిన్న జెనీవా బయలుదేరేముందు ఖండితంగా చెప్పాడు. జెనీవా చర్చల్లో అమెరికా పాల్గొనదనీ, వారు పరిశీలకులుగా ఉంటారని చెప్పారు.

సైప్రస్ సమస్య పరిష్కారాన్ని చేపట్టేందుకు జెనీవా చర్చలు జరగడంలేదనీ, భద్రతా సంఘం తీర్మానం మేరకే సంప్రతింపులు జరుగుతాయనీ అన్నారు.

సైప్రస్‌లో ప్రస్తుత పోరాటం, కాల్పులు జరగడం లేదుగానీ, పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది.

వర్కింగ్ జర్నలిస్టుల 3 వ వేతన సంఘం

న్యూఢిల్లీ, జూలై 26

వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన మూడవ వేతనసంఘ నియామకాన్ని త్వరలోనే చేస్తున్నట్లు వచ్చిన వార్తను కేంద్ర కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘురామారెడ్డి లోక్‌సభలో నేడు తిరస్కరించారు.

శ్రీ వసంత్ సాఠే ప్రశ్నకు వ్రాత పూర్వకంగా సమాధానమిస్తూ, యీ వేతన సంఘం ఏర్పాటుకు 1973 అక్టోబరులోనే నిర్ణయం జరిగిందనీ, అధ్యక్షుని, స్వతంత్ర సభ్యులను, యజమానుల, కార్మికుల ప్రతినిధుల నియామకం విషయంలో నిర్ణయాలు రూపొందించబడుతున్నాయని మంత్రి తెలియజేశారు.

శాసన మండలి రద్దు

(1 వ పేజీ తరువాయి)

నిర్వాలని శ్రీ కృష్ణ అన్నారు.

పి. వి. రమణ

అంతకుముందు యీరోజు చర్చను శ్రీ పి. వి. రమణ (కాం) ప్రారంభిస్తూ యిలా అన్నారు.

పీకేవిస్ బాధ్యతలను ప్రభుత్వం నిర్వహించలేదని భావిస్తున్నాను. మనం కూడా పార్లమెంటరీ వ్యవహారాలలోను ఏర్పాటు చేసిన దానిని పీకేవిస్ అన్నజెప్పారి.

వచ్చే సంవత్సరం మనకు సెనెటిన్ సెంబర్ రాబోతున్నందున పాంతేతర నివుంబును యితర రాష్ట్రాల నుండి తీసుకొని రాక, మనదగ్గరే పాంతేతర శిక్షణా కేంద్రాన్ని స్థాపించాలి.

కేరళలో ఉద్యోగి పదవీ కాలం ముగియ డానికి రెండు నెలల ముందుగా పెన్షన్ దరఖాస్తు పెడితే పదవీ కాలం ముగిసిన రోజుకు పెన్షన్ మంజూరు అవుతుంది. మనంకూడా యీ పద్ధతి అవలంబించాలి.

సి. హెచ్. వరకరావు నాయుడు వరంగల్ జిల్లాకు ప్రజా సేవా దృక్పథం ఏ మాత్రంలేదు. ప్రభుత్వ ఉద్యోగాలలో పున్నవారు రాజ్యాంగ సూత్రాల పరిధిలో ప్రజా సేవకు అంకితం కావాలి.

జి. కమలాదేవి (కాం): అగ్నిప్రమాదాలకు గురై నిర్వాసితులైన వారికి సహాయాన్ని సగదు రూపంలోకాక వస్తురూపంలో చేయాలి.

రంగారావు: ప్రజలను పీడించే అధికారుల రక్షణ కల్పిస్తూ పరిశుద్ధమైన పరిపాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తానన్నదంవట్టి భ్రమ. ప్రజలలో అసంతృప్తి పెరిగి పోకముందే జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నాను.

గవర్నర్ పదవి రద్దుకు డి మాండ్

శ్రీ రజబ్ అలి: కంట్రాక్టర్లు, ఉన్నతాధికార్లు, రాజకీయ నాయకులు కలసికట్టుగా జరుపుకున్న అవినీతి దుకాణాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలేదు.

పెద్ద ఉద్యోగస్తుల వేతనాలపై పరిమితి పెట్టాలి. గవర్నర్ పదవిని రద్దుచేయాలి. రాష్ట్రాలకి మోయలేని బరువుగావున్న రెవిన్యూబోర్డును కూడా రద్దు చేయాలి.

ప్రభుత్వ యంత్రాంగంలో క్రిందినుండి పైదాకా లంచగొండితనం నిండివున్న దాన్ని సంస్కరించే దిక్కులేదు.

పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని అరికట్టడానికి చర్యలు చేపట్టాలి. గ్రామీణులకు, దళిత వర్గానికి ఉపయోగపడుతున్న అన్నారీ కార్లు, రాజకీయ నాయకులు కలసికట్టుగా జరుపుకున్న అవినీతి దుకాణాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలేదు.

పెద్ద ఉద్యోగస్తుల వేతనాలపై పరిమితి పెట్టాలి. గవర్నర్ పదవిని రద్దుచేయాలి. రాష్ట్రాలకి మోయలేని బరువుగావున్న రెవిన్యూబోర్డును కూడా రద్దు చేయాలి.

ప్రభుత్వ యంత్రాంగంలో క్రిందినుండి పైదాకా లంచగొండితనం నిండివున్న దాన్ని సంస్కరించే దిక్కులేదు.

పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని అరికట్టడానికి చర్యలు చేపట్టాలి. గ్రామీణులకు, దళిత వర్గానికి ఉపయోగపడుతున్న అన్నారీ పథకాలు వద్దనిని వత్తిడి చేయాలి. దర్యాప్తు చేయాలి. కూడుకుడి పనుతులాల బంగారం పరిమితి విధించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి పై మేరకు సూచన చేశారని అర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఆదాయపు పన్ను బకాయిల వసూళ్లు

న్యూఢిల్లీ, జూలై 26

ఆదాయపు పన్ను (కంపనీలపై పన్నుతో బాటు), సంపద పన్ను, బహుమతి పన్ను, సుంకం—వీటికి సంబంధించిన మొత్తం బకాయిలు 1974 మార్చి 31నాటికి రు. 864.88 కోట్లున్నాయని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్, లోక్‌సభలో నేడోక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 1974 జూన్ 30 వ తేదీనాటికి బకాయిలు తేనేమి, కొత్త డిమాండ్లు రావలసి తేనేమి మొత్తం రు. 141.86 కోట్లు వసూలయ్యాయని ఆయన చెప్పారు

జిందాల్ సంస్థలపై దాడులు

ఈ సంవత్సరం ఏప్రిల్ - జూన్ మాసాల మధ్య 103 సందర్భాల్లో రాండి పన్నుశాఖ దాడులు జరిపిందనీ, యిటువంటి దాడులు గుప్తధనానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రముఖ పాత్ర వహిస్తాయనీ కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ గణేష్ అన్నారు.

అదాయపు పన్ను అధికారులు, ఇతర న్యాయాధికారులలో కుమ్మక్కవుతున్నారన్న ఆరోపణలను అయన తిరస్కరించారు.

జిందాల్ గ్రూపువ్యాపార సంస్థలపై దాడులు సంబంధించిన ప్రశ్నలకు జవాబిస్తూ, యీ సంస్థ ఉక్కు సామ్రాజ్యపు పెద్ద పెట్టబడ్డాక్‌మార్కెట్ చేస్తోందనీ, అస్తిపాస్తులను కూడా బాగా పెంచుకుంటోందనీ అయన చెప్పారు.

ఈ గ్రూపుకు చెందిన ఒక యింట్లో ఒక స్త్రీ నిశ్శబ్దగతి తలుపులు బిగించుకొని కాలా పస్తకాలను, తదితర పత్రాలను తగలబెట్టారని ప్రయత్నించిందనీ, కొన్ని బాలా పుస్తకాలు బట్టబయలయినీ గణేష్ అన్నారు.

కొన్ని దాడుల సందర్భంగా, కొందరు వ్యక్తులు అదాయంపన్నును అధికారులపై అత్యాచారానికి పూనుకున్నారని చెప్పారు.

మాదత (కాడు) సంస్థ డైరెక్టర్లలో ఒకరు యీ జిందాల్ గ్రూపుకు చెందిన వాడన్న విషయంలో తమ దగ్గర సమాచారమేమీ లేదని శ్రీ కె. వి. హాల్దార్ ప్రశ్నకు జవాబిస్తూ గణేష్ చెప్పారు.

జిందాల్ గ్రూపు వ్యాపార సంస్థలపై అదాయపు పన్నుశాఖ దాడులను శ్రీ ఎస్. ఎమ్. బనర్జీ అభినందిస్తూ, సంపన్న వ్యక్తి రికార్డు రుజువైన యీ జిందాల్ అనే వ్యక్తి కిచ్చిన ఎన్నికల్ శ్రీ విజయను ఉపసంహరించాల్సిందిగా రాష్ట్రపతికి ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందా అని మరో ప్రశ్నించారు.

ఖమ్మం వైద్యోద్యోగుల నిరాహార దీక్షలు

ఖమ్మం, జూలై 25

ఖమ్మం వైద్యోద్యోగుల నిరాహార దీక్షలు నేడు నాలుగవ రోజుకు చేరుకున్నాయి

మొన్నటి రెండవరోజు నిరాహారదీక్షలో శ్రీయుతులు జూపిభాస్, కిషన్‌లాల్, అక్కయ్య, నరసయ్య ప్రభృతులు పాల్గొన్నారు.

చావన్ తిరస్కృతి

బొంబాయి అర్థికవేత్తల సూచనలను

న్యూఢిల్లీ, జూలై 26

పాక్షికంగా పెద్దనోట్ల చలామణిని రద్దు చేయడం లాంటి సూచనలతో బొంబాయి అర్థికవేత్తలు ప్రతిపాదించిన పథకాన్ని అర్థిక మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోక్‌సభలో తిరస్కరించారు.

"ఈ ప్రతిపాదనలు అంగీకరించడం చాలా కష్టం అని నేను యిదివరకే చెప్పాను. ఎందుకంటే భారత పరిస్థితికి యిది అనువుగా వుండదు" అని చవన్ అన్నాడు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి వీలుగా ఇన్‌స్ట్రూమెన్స్ పాలసీదారుల డబ్బును, ప్రావిడెంట్‌ఫండ్‌ను గ్రాట్యుటీ పథకాలలోను వ్యాపార దరఖాస్తు ముడి పెట్టాలన్న సూచనను అంగీకరించలేనని అన్నారు.

కొంత శాతం మేరకే నోట్లను ముద్రించాలన్న అంశాలు పెట్టడం చాలా కష్టం అని చవన్ చెప్పారు.

శాతం కంటె ఎక్కువగా నోట్లను ముద్రించడానికి అనుమతి యివ్వకూడదని బొంబాయి అర్థికవేత్తలు సూచించారు. అయితే నోట్ల ముద్రణాన్ని తగ్గించాలన్న పథకాన్ని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించి. కొన్ని చర్యలు తీసుకొంటున్నదని అన్నారు.

రిజర్వు బ్యాంకు పునర్వ్యవస్థీకరణకు సంబంధించి గూడా వారు చేసిన సూచనలు అంగీకరించలేనని అన్నారు.

ఇంద్రజిత్‌గుప్తా విమర్శ

బ్యాంకులముందు రుణాలు తీసుకొని విల్లలుచేసేవారికి రుణాలు యివ్వకూడదని రిజర్వుబ్యాంకు బోర్డులోవున్న ఎన్నికయిన బ్యాంకు ఉద్యోగుల ప్రతినిధులు చేసినసూచనలను రిజర్వుబ్యాంక్ పరిశీలించడంలేదని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా విమర్శించారు. యాజమాన్యంలో యీ రకం కార్మిక భాగస్వామ్యంవల్ల ప్రయోజనమేమిటో అని ఆయన ప్రశ్నించారు.

కొన్ని సూచనలు అంగీకరిస్తున్నామని మంత్రి సమాధానం చెప్పారు.

బంగారంపై పరిమితికి ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జూలై 26

కుటుంబానికి పరిమితులూ, కూడుకుడి పనుతులాల బంగారం పరిమితి విధించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి పై మేరకు సూచన చేశారని అర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు లోక్‌సభలో చెప్పారు.

బొంబాయిలో రైల్వే ఉద్యోగుల ధర్నా

బొంబాయి, జూలై 26

రైల్వే సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై ఎగ పాలింపుతర్యలను నిరసనగా నేటి ఉదయం సగంలో హాఫ్ డే లోక్‌కద్ద 200 మంది మధ్య, పశ్చిమరైల్వే ఉద్యోగులు ధర్నా చేశారు.

సమ్మె వందర్భంగా తొలగించబడిన, సస్పెండ్ చెయ్యబడిన ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలని, సర్వీసు బ్రేక్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, సమ్మెలో పాల్గొన్న వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ప్లేకార్డులు దరించి నినాదాలిచ్చారు.

హాజరౌతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుదల

పాట్నా, జూలై 26

పాట్నా యూనివర్సిటీ పరీక్షలకు హాజరౌతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది.

పరీక్షలు నిన్న ప్రారంభమయ్యాయి.

నేడు పరీక్ష జరుగుతున్న స్థానిక కారాగారంలో ఖైదీలు వినిపించారు. ఎవ్వరూ గాయపడలేదు.

బంగారంపై పరిమితికి ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జూలై 26

కుటుంబానికి పరిమితులూ, కూడుకుడి పనుతులాల బంగారం పరిమితి విధించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ప్రణాళికా శాఖ స్టేట్ మంత్రి పై మేరకు సూచన చేశారని అర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు లోక్‌సభలో చెప్పారు.

సులభ పద్ధతులపై సోవియట్ రుణం

తిరిగి చర్చలు జరగనున్నట్లు

ఆర్థిక మంత్రి చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 26

లోక్‌సభలో నేడు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. కె. వాంద్రప్పన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ భారత - సోవియట్ ఆర్థిక సహకార సంయుక్త కమిషన్ రెండు మాసాల్లో మాస్కోలో సమావేశమవుతుందని ఉభయదేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సంబంధాలను మెరుగుపర్చేందుకు ముందు తీసుకోవలసిన చర్యలు గురించి ఆ సమావేశంలో సంప్రదింపులు జరుగుతాయని ఆర్థికమంత్రి శ్రీ చవన్ చెప్పారు.

ఇటీవల తన మాస్కో సర్వేలు సందర్భంగా జరిపిన సంప్రదింపుల కొనసాగింపుగా, సోవియట్ రుణాలను మరింత సరళం చేయడం, భారత దేశంలో అభివృద్ధి పనులకు కొత్త రుణ సహాయాలను పొందేందుకు ప్రాజెక్టులను అమలుజరుపడం కాకుండా కాన్ దేశాల అంతర్జాతీయ బ్యాంకు నుండి నిధుల సేకరణ మొదలైన అంశాలపై సంప్రతింపులు జరుగుతున్నాయని చవన్ శ్రీ చవన్ చెప్పారు

తన మాస్కో పర్యటన సందర్భంగా సోవియట్ యూనియన్

పారిశ్రామిక వేత్తలకు విద్యుత్ కనెక్షన్లు

విజయవాడ, జులై 25

విజయవాడ పారిశ్రామిక ప్రాంతం లోను, యిండస్ట్రియల్ ఎస్టేట్‌లోని కొత్త యూనిట్లు తరవుగ విద్యుత్‌బోర్డుకు డబ్బులు యివ్వటానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక కార్పొరేషన్ ఒక పథకాన్ని రూపొందించి నట్లు కృష్ణాజిల్లా కలెక్టరు నేడొక ప్రకటనలో తెలియజేశారు.

వడ్డీరేటు విషయంలో సదుపాయం వుంటుంది. సర్వీసు కనెక్షన్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లించాలి వివరాలను కలెక్టరు కార్యాలయంలోని పారిశ్రామిక విభాగంనుండి తెలుసుకోవచ్చు.

అల్యూమినియం మిల్స్‌కు ముడిపదార్థాల కొరత

హైదరాబాద్, జులై 25

రాష్ట్రంలో అల్యూమినియమ్ రోలింగ్ మిల్స్ ముడిపదార్థాల కొరత సమస్యను ఎదుర్కొంటున్నవని నేడు శాసనమండలిలో పరిశ్రమల మంత్రి శ్రీ జనారెడ్డి చెప్పాడు.

ఈ విషయంపై కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు పావశాన తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ మిల్స్‌కు ముడిపదార్థాలను సరఫరా చేసే ఫ్యాక్టరీలలో విద్యుత్‌కోతవల్ల ఉత్పత్తి పడిపోయిందనీ, అందువల్ల మిలలకు సరఫరా చేసే ముడిపదార్థాలలో కోతా దాదాపుగ్గింద బడిందని శ్రీ జనారెడ్డి చెప్పారు. దేశంలో ముడి పదార్థాలను తయారుచేసే మూడు యూనిట్లు మూతపడి వున్నవన్నారు.

ఈ కొరతను పెంచివేసేట్లు చూచేందుకు పర్యాలు తీసుకోవడమున్నవని. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికార స్థానాలు వత్నిలు జరుగుతున్నాయని అయన చెప్పారు. ఈ విషయంపై కేంద్ర పారిశ్రామిక మంత్రితో తాను చర్చలు జరపగలనని అయనన్నాడు.

అంతకుముందు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ అల్యూమినియం రోలింగ్ మిలలు అకు 60 శాతం ముడి పదార్థాల అవసరం కాగా 74 శాతం మాత్రమే లభ్యమవుతున్నాయని చెప్పాడు

మన రాష్ట్రంలో ఈ మిలలకు ముడి పదార్థాలను సరఫరా చేసేది దాదాపు చెందిన సంస్థ అసహకారమును వ్యక్తపరచేసిన వ్యవస్థా ఈ సంవత్సరం పై మేరకు కూడా ముడి పదార్థాలు లభ్యం కాకపోయే ప్రమాదం ముందని శ్రీ కృష్ణారావు చెప్పారు.

ఎర్రన్నపాలెం సత్యనారాయణ ఇప్పటికే పాక్షికంగా మూతపడిన ఈ మిలలు పూర్తిగా మూతపడే ప్రమాదముందని అయనన్నాడు.

ఉమ్మడిబోర్డుకు చెందిన అల్యూమినియం ఫ్యాక్టరీస్ ప్రస్తుతం వేలం వేయబడుతున్నదని, దీనిని రోలింగ్ మిల్స్‌కు సరఫరా చేసే విషయాన్ని పరిశీలించవలసిందిగా విద్యుత్ మంత్రిని శ్రీ కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

విద్యుత్‌బోర్డునుంచి ఈ అల్యూమినియమ్ ఫ్యాక్టరీస్‌ను కొంటాయి తదితర ప్రాంతాల నుండి వచ్చిన గుత్తేదారులు కొనుగోలు చేసి, దానిని రాష్ట్రంలోనే అమ్మి, లాభాలు సంపాదించుకుంటున్నారని అయన తెలిపాడు.

రోలింగ్ మిల్లులకు సరఫరా చేసే ఈ ఫ్యాక్టరీస్‌ను నిలో ఒక ప్రాతిపదికపై రేటును నిర్ణయించవచ్చునని అయనన్నాడు.

ఇనుము కొరతతో అన్ని లోహం ఫ్యాక్టరీలను వేలంద్వారా అమ్మకూడదని, ఇంతకుముందు అనుసరిస్తూ వచ్చిన ఈ పద్ధతిని విరమించి వలసిందిగా విద్యుత్‌శాఖలో అన్ని విధాలను తాను కోరనున్నానని శ్రీ జనారెడ్డి చెప్పాడు.

రాయలసీమలో పరిశ్రమలు

రాయలసీమలో నెలకొల్పే పరిశ్రమలకు ఇంతవరకు రు 71.64 లక్షలు సబ్సిడీగా మంజూరు చేయటం జరిగిందని పరిశ్రమల మంత్రి శ్రీజనారెడ్డి శాసనమండలిలో చెప్పాడు.

రాష్ట్రంలో పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాల జాబితాలో 6 ప్రాంతాలు చేర్చబడ్డాయని, ఇందులో రాయలసీమకు చెందిన రెండు ప్రాంతాలు, తెలంగాణాకు చెందిన మూడు ప్రాంతాలు, కోస్తా ప్రాంతంలో శ్రీకాకుళంజిల్లా యీజాబితాలో చేర్చబడిన వని అయన చెప్పాడు.

వెనుకబడిన ప్రాంతాలలో నెలకొల్పే పరిశ్రమలకిచ్చే సబ్సిడీ 10 శాతం నుంచి 15 శాతానికి పెంచటం జరిగిందని, పరిశ్రమలను నెలకొల్పేందుకు దరఖాస్తులు పెట్టే పద్ధతిని సులభతరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నవని అయన చెప్పాడు.

వెనుకబడిన ప్రాంతంగా గుర్తించబడానికి ఆ ప్రాంతంలోని తలసరి ఆదాయం, కార్మికుల సంఖ్య, విద్యుత్ వినియోగం, రోడ్లు, రైల్వేల పరిస్థితి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని శ్రీ జనారెడ్డి చెప్పారు.

కేరళ కాంగ్రెస్‌లో చీలిక ?

కొట్టాయం, జులై 25

ఇద్దరు కేరళ కాంగ్రెస్ నాయకులు మంత్రి మండలికత్వం ఇహస్తీరణం, మరొకరిని అభిశంసించడంతో పార్టీలో చీలిక తప్పని స్థితి ఏర్పడింది.

లెజిస్లేచరు పార్టీ డిప్యూటీ నాయకులు శ్రీ ఇ. జాన్ జాకోబ్, పార్టీ మొదటి కార్యదర్శి శ్రీ మత్తయిస్ బుధవారం రాజీనామాలను పార్టీనుండి బహిష్కరించారు.

పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనకపోవడంచేత శాసన సభ్యులు శ్రీ జె. ఎ. చాకోను పార్టీ అభిశంసించింది.

చౌదరికి కేరళ కాంగ్రెస్ తాఖీదు

రాష్ట్రపతి ఎన్నికలలో ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ త్రిదిబ్ కుమార్ చౌధరిని కేరళ కాంగ్రెస్ బలపరుస్తుందని పార్టీ అధ్యక్షులు శ్రీ కె. యం. జార్జి నేడిక్కడ రాష్ట్ర పార్టీ కార్యవర్గంలో ప్రకటించారు.

లోక్‌సభలో ముగ్గురు, రాష్ట్ర శాసన సభలో 18 మంది కేరళ కాంగ్రెసు సభ్యులున్నారు.

అలమూరు తా॥ లో సెకిలు ప్రదర్శన

అధిక ధరలకు వ్యతిరేకంగా

అలమూరు, జులై 25

తూర్పు గోదావరిజిల్లా అలమూరు తాలూకాలో నిన్న కమ్యూనిస్టుపార్టీ, యువజన సమాఖ్యల ఆధ్వర్యాన అధిక ధరలకు వ్యతిరేకంగా సైకిలు ప్రదర్శన జరిగింది. శ్రీయుతులు జె. వి. వి. సూర్యనారాయణ, ఎమ్. సత్తిబాబు, పి. హెచ్. వెంకటరావులు నాయకత్వం వహించిన యీ ప్రదర్శనలో 500 మంది నిరుద్యోగ యువకులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

ప్రదర్శన అనంతరం అలమూరులో జరిగిన బహిరంగసభలో శ్రీ జె. వి. వి. సూర్యనారాయణ ప్రభుత్వ దుష్ట విధానాలను కఠినతరంగా ప్రజలు ఉద్యమాన్ని నిర్మించవలసిన అవసరాలను వివరించారు. (ఎ.ఎం.)

భారీ ఇంజనీరింగ్ పరిశ్రమకు సోవియట్ సహాయం

మంత్రి టి.ఎ. పాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 25

భారీ ఇంజనీరింగ్ గనుల త్రవ్వకపు యంత్రాల రంగంలో భారతదేశం కోరిన సాంకేతిక సహకారం సహాయాన్ని అందచేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించినదని భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడిక్కడ తెలిపారు.

శ్రీ పాయ్ సోవియట్ యూనియన్, హంగరీ, లండన్‌లలో పర్యటించి గురువారం స్వదేశానికి చేరుకొన్నారు.

యు.యస్.ఆర్. విదేశీశాఖతో మాట్లాడుతూ సోవియట్ సహకారంతో విస్తరిస్తున్న ప్రాజెక్టులకు సరఫరాలు, విడిభాగాలు సరఫరా విషయమై చర్చలు జరిపినట్లు తెలిపాడు.

రాంచీలోని ఇంజనీరింగ్ పరిశ్రమ ఉత్పత్తి, వినియోగించడానికి భారత-సోవియట్ నిపుణుల కమిటీ ఏర్పాటుకు సోవియట్ యూనియన్ అంగీకరించిందని తెలిపాడు

గనుల త్రవ్వకపు యంత్రాల సాంకేతిక విషయాలలో నిరంతర సహకారానికి సంబంధించిన దీర్ఘకాల పథకానికి సోవియట్ నాయకులు అంగీకరించారని ఆయన తెలిపాడు.

భారత హెవీఎలక్ట్రికల్స్, హరిద్వార్, హెచ్. ఇ. సి. రాంచి, దుర్గాపూర్, విస్తరణ కార్యక్రమాలపై ప్రధానంగా సోవియట్ యూనియన్‌లో చర్చలు జరిపినట్లు అయన తెలిపాడు.

అత్యవసర వస్తువుల చట్టంలోని నిబంధనల అమలు

న్యూఢిల్లీ, జులై 25

కాగితాలమీద శిక్షలు పెంచడానికి బదులు అత్యవసరవస్తువుల చట్టంలోని నిబంధనలను అమలుపరచడానికి చర్యలుతీసుకోవాలని నేడు రాజ్యసభలో అధికారపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

అత్యవసర వస్తువుల నవరణ బిల్లుపై చర్చలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జస్. ఎ. అహమ్మద్ పాల్గొంటూ శిక్షలు వేయడానికి బిల్లైన నిబంధనలు అసలు చట్టంలోనే వున్నాయనీ, అయితే ఎంతమంది నేరస్తులను పట్టుకొని అక్కడి కక్కడే నిదారణజరిపి శిక్షలు విధించారో తెలుసుకోగోరుతున్నానని అన్నాడు.

డి. యం. కె. సభ్యుడు మారిస్వామి బిల్లుపట్ల హర్షం ప్రకటించాడు.

బిలును వాణిజ్యమంత్రి శ్రీ ధవాపాయ్ ప్రవేశపెట్టారు.

అత్యవసరవస్తువుల చట్టం క్రింద శిక్షలు 5 నుండి 7 సంవత్సరాలకు పెంచుతూ రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సుల స్థానే యీ బిలు ప్రవేశపెట్టారు.

ఈ సవరణ బిల్లుక్రింద నేరస్తులను శిక్షార్హులైన వారుగా పరిగణిస్తారు. బెయిల్ కూడా యివ్వరు.

క్లబ్‌లను నిషేధించాలి

శాసనమండలిలో శ్రీ కనపర్తి నాగయ్య డిమాండ్

హైదరాబాద్, జులై 25

రాష్ట్రంలో క్లబ్ పేరుతో అనేక ధాదాలు జరుగుతున్నాయని, వాటిని విశేషించాలని నేటి శాసనమండలిలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కనపర్తి నాగయ్య డిమాండ్ చేశారు. గాంబ్లింగ్ బిల్లుపై చర్చలో పాల్గొంటూ అయన పైవిధంగా డిమాండ్ చేశారు.

అక్షరాలా రూపాయలతో భవనాలను నిర్మించడంలోనూ వేల రూపాయలు ఖర్చుపెట్టి ఈ క్లబ్‌లు గూండాలను పోషిస్తున్నాయనీ, సామాజిక జీవితం కలుషితం చేస్తున్నాయని అయన విమర్శించారు. గుంటూరు తదితర నగరాల క్లబ్‌లలో పోలీసు అధికారులు కూడా ప్రవేశించే స్థితి లేదన్నాడు.

కాటన్ మార్కెట్ అడ్డ తదితర గాంబ్లింగ్ పేద ప్రజల జీవితాన్ని మరింత దుర్భరం చేస్తున్నదనీ, గ్రామాలకు ప్రాకుతుందని తెలిపాడు.

అంతకుముందు సభానాయకులు శ్రీ కృష్ణమూర్తి నాయుడు బిల్లును ప్రవేశపెడుతూ రాష్ట్రంలో రెండు ప్రాంతాలలో రెండు రకాల చట్టాలున్నాయని సమగ్రచట్టం తెచ్చడం ఈ బిలు ఉద్దేశమని తెలిపాడు.

చర్చ ప్రారంభిస్తూ జనసంఘ్ సభ్యులు శ్రీ చలపతిరావు గుర్రపు పందాలను నిషేధించాలని కోరారు.

శ్రీయుతులు రోశయ్య, వై. వి. వి. రంగారెడ్డి, సింగరాజు రామకృష్ణయ్య, జూపూడి యజ్ఞనారాయణ చర్చలో పాల్గొంటూ జూదగృహాలపై మరింత తీవ్ర చర్యలు తీసుకోవలసిన మరింత పెద్ద శిక్షలు విధించాలని కోరారు. అధికార క్లబ్‌లలో చట్టాన్ని అమలు పరచవల్సిన అధికారులు అడుతున్నారని శ్రీ రామకృష్ణయ్య విమర్శించారు.

మంత్రి కృష్ణమూర్తినాయుడు మాట్లాడుతూ గుర్రపు పందాలు వేరే చట్టానికి సంబంధించిందన్నారు. పోలీసుశాఖలో లోపాలున్నమాట నిజమేనని, అయితే నాధ్యమైనంతవరకు సమర్థవంతంగా చట్టాన్ని అమలు పర్చేందుకు కృషి చేస్తామని అన్నారు.

అనంతరం బిలును, కాజాలవారీగా సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది.

జనసంఘ్ సభ్యుల సూచనమేరకు ప్రభుత్వ సవరణలలో ఒక పదం మార్పు చేయడానికి మంత్రి అంగీకరించడంతో యజ్ఞనారాయణ రాసి ప్రతిపాదించిన సవరణను ఉపసంహరించుకున్నారు.

కాగజ్ నగర్‌లో వైద్య ఉద్యోగుల ప్రదర్శన

సిర్పూర్, జులై 25

రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘం ఆదేశానుసారం నిన్న ఉదయం కాగజ్‌నగర్‌లో ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి ముందు ఉద్యోగులు ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనానంతరం స్థానిక యూనియన్ కార్యదర్శి శ్రీ వి. జయన్న ప్రదర్శకులనుద్దేశించి ఉపన్యసించాడు.

సిండికేట్ బ్యాంక్ పురోగతి

మణిపాల్, జులై 25

జాతీయకరణ అనంతరం ఈ మధ్య సంవత్సరాలలో సిండికేట్ బ్యాంక్ గణనీయంగా పురోభివృద్ధి సాధించిందని ఆ బ్యాంక్ జనరల్ మేనేజరు శ్రీ హెచ్. ఎస్. రావు పత్రికలకు విడుదలచేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

జూలై 19, 1969 నుండి ఈ మధ్య సంవత్సరాలలో డిపాజిట్లు రూ. 126.86 కోట్ల నుండి రు. 334.37 కోట్లకు పెరిగాయని శ్రీ రావు తెలిపాడు. డిపాజిట్ ఖాతాలలో 98% రూ. 5,000 లకు తక్కువ తీసుకుంటూ ఖాతాలున్నాయి. ఈ బ్యాంక్ అరేబియా సముద్ర దీవులలోను, హిందూమహాసముద్ర దీవులలో కూడా బ్రాంచీలు నెలకొల్పబడ్డాయి.

బ్రాంచీల సంఖ్య 806 నుండి 885 కు చేరింది. ఉద్యోగుల సంఖ్య 4833 నుండి 12806 కు పెరిగింది.

సాంఘిక అవసరాలను సాధించేందుకు ప్రాధాన్య రంగాలకి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చింది. వీటికి ఇచ్చిన అడ్వాన్సులు రు. 34.18 కోట్ల నుండి రు.108.31 కోట్లకు పెరిగాయి.

రు. 3 కోట్లు సహాయంచేసి 1700 విద్యార్థులకు ఉద్యోగులు తమంతట తామే ఉపాధి కల్పించుకునేలా చేసిందని జనరల్ మేనేజర్ తెలియజేశారు.

ఖమ్మంజిల్లా మధిర తాలూకా

సిరిపురం గ్రామ భూస్వాముల చర్య

160 హరిజనకుటుంబాల సాంఘికబహిష్కరణ

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, జులై 26

ఖమ్మంజిల్లా, మధిరతాలూకా, సిరిపురం హరిజనవాడకు పక్కన యాభై 160 కుటుంబాల వారిని గ్రామంలోని భూస్వాములు సాంఘిక బహిష్కరణ చేశారు

వారిని కూలికి పిలువరూడదనీ, జీతాలకు వుంచుకోకూడదనీ గ్రామంలో విద్యావంతవర్తమానులు అమ్మకూడదని ఆంక్షలు విధించారు. ఏవైనా ఈ సాంఘిక బహిష్కరణను, ఆంక్షలను ఉల్లంఘిస్తే అలాంటి వారినికూడా బహిష్కరిస్తామని బెదిరిస్తున్నారు. ఈ బహిష్కరణ ఈ నెల 24 వ తేదీ నుండి సాగిస్తున్నారు.

గ్రామ సమీప పేరులో 300 ఎకరాల బంజరాయి భూమి వుంది. ఈ భూమిని గ్రామంలో వలసవుండేవారు వ్యక్తులు కొందరు ఆక్రమించారు. దీనిలో 15 ఎకరాలు పైగా పట్టాలేని నాయకుడుగా చెలామణి అవుతున్న, డాక్టరీవాడినని చెప్పుకొంటున్న ప్రభాకర్‌రెడ్డి కాకేశారు. ఈ 300 ఎకరాల లేండ్ అండ్ రిసర్చ్ క్రింద నాలుగుసార్లు వుంది.

ఈ భూమిని తమకు యిస్తేంద వలసిందిగా హరిజనులు కోరారు. ఈ సంవత్సరం ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి రంగాయులను కలగొట్టాలనీ, సహకార పద్ధతిలో సమిష్టి వ్యవసాయ క్షేత్రం ఏర్పాటు చేయాలని సంకల్పించారు. హరిజనులు సమిష్టి వ్యవసాయ కేంద్రం సభ్యులుగా చేరారు. పోలీసులు, సాయుధ పోలీసులను గూడా యిక్కడ కాపలా వుంచారు. భూములను విభజించారు. దీనిలో రెచ్చిపోయిన భూస్వాములు ఈ సాంఘిక బహిష్కరణను పాల్పడ్డారు.

కొందరు హైదరాబాద్‌వెళ్ళి మంత్రుల స్థాయిలో మంత్రాంగం సాగిస్తున్నారు.

తేజోమయి

ఆదివారం జులై 28

శక 1896 శ్రావణ 6

హైదరాబాదు ఎ

405.4 మీ. (740 కిలో సై.)

6.10 భక్తిరంజని : తత్వం, అన్నమాచార్య. పురందరదాస్ కృతులు, 8.20 లలిత సంగీతం : పి. జి. శ్రీనివాస్, జమునారాణి పంచదసాలు: 8.30 ఎస్. ఎస్. శ్రీనివాస్ : వేణువు: 9.30 మీకు కోరిన పాటలు: 1.10 చిత్రసీమ: ఐది వంటలు : భరత తమ్ముడు, మనుషులు - మనసు, పెండ్లి కాంజూలం: 3.00 నాటిక (విశాఖపట్నంనుండి రిలే): 6.50 ఎమ్. జె. రావు: వీణ: 7.45 ఈ మానవు పాట: వి. వసంత: 7.50 చిత్రసీమ : ఓ సీత కథ, బంగారు పంజరం, పూలమాల: 8.15 వికాస తరంగిణి: 8.30 జానపద గేయాలు: 8.45 లలిత సంగీతం : ఎమ్. నరసింహమూర్తి: 9.30 హాలికత (విశాఖపట్నంనుండి రిలే): 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

3.10 భక్తిరంజని: దేశభక్తి గేయం, తిరుప్పావై, వెంకట్రాయుడు కీర్తనలు, సమ్మతి గీతాలు: 7.15 అమర వాణి సంస్కృతి కార్యక్రమము: 7.30 'దెయ్యాలు' రేడియో కార్టూన్: 11.45 కల్పలత: 1.00 చిత్రతరంగిణి: తేనె మనసులు. నాదీ అదృష్టం: 2.10 మహమ్మద్ ఖాదింసాహెబ్: వారినెడ, డి. పాండురంగరాజు: వయొలిన్, కె. సీతారాం: మృదంగం: 3.00 కంచికి చేరని కథ - వాటిక, రవన: టి. పతాంజలి శాస్త్రి వి. ఎస్. కాశ్యేశ్వరరావు: 3.30 జానపద గేయాలు: 9.15 లాలిత ధారి: 9.30 హాలికత (విశాఖపట్నంనుండి రిలే): 10.30 ప్రసార సమాప్తి.

శ్రీవేమరాజు భానుమూర్తికిసత్కారం

న్యూఢిల్లీ, జులై 25

సిక్కు మత గ్రంథం 'గురుగ్రంథ్ సాహిబ్'ను తెలుగులోకి అనువదించినందుకు తెలుగు రచయిత, కేంద్ర ప్రభుత్వ డివ్యాటీ ఫైనాన్షియల్ ఇన్‌సర్ మేనేజర్ అయిన శ్రీ వేమరాజు భానుమూర్తికి పంజాబ్ యూనివర్సిటీ స్వాతంత్ర్యోత్సవ సంవత్సరంలో ఈ నెల 17వ తేదీన పాటియాలాలో డి. లిట్ పట్టం కలిపించి సత్కరించారు.

అప్పు లభించును

రు. 10 000 వరకు తక్కువగాని ఋణాలు. ఇంకా అంతకు మించిన ఏ పెద్ద మొత్తాలైనా స్థిరాస్తులు, పరిశ్రమలు. విలువైన సెక్యూరిటీలపై సరసమైన వడ్డీ, దీర్ఘకాలిక సులభ వాయిదాలపై తిరిగి చెల్లించు పద్ధతిని ఏర్పాటు చెయ్యబడును. సత్వర నిర్ణయాలు శీఘ్ర పరిష్కారాలు, మీ ప్రతిపాదన వివరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్

శాంతినివాస్ సెకండ్ ఫ్లోర్, ప్రార్థనసమాజ్ 292/302 వి. పి. రోడ్డు బొంబాయి-4. టెలిఫోన్: 381131

తప్పక చూడండి!

పరమేశ్వరి - విశాఖపట్నం
విశ్వశాంతి - ఏలూరు
వెంకటేశ్వర - అమలాపురం
త్వరలో
విజయవాడ, పార్వతీపురం, తెనాలి, పాలకొల్లు, బొబ్బిలి, గూడూరు
శ్రీ శారదా రిలీజ్
ఫోన్: 61313, 75353.

EDUCATIONAL

ANDHRA UNIVERSITY

NOTIFICATIO

Applications in the prescribed forms for admission ... Arts, Science, Commerce, Law, Engineering and Technology Courses in the University Colleges at Waltair, and the University Postgraduate Centre, Guntur should be sent to the Principals concerned on or before 17 th August 1974. For each course a separate application form should be used.

Each form can be had from the office of the principal concerned.

(1) in person on payment of Re. 1/-
(2) by post on submitting a crossed postal order for Rupee one favouring the principal and a self-addressed envelope (10" x 5") with stamps worth fifty five paise affixed thereon.

COURSES OF STUDY :-

University Colleges of Arts, Commerce & Law, Waltair.

1. M. A. History, Ancient Indian History and Archaeology, Mathematics, Philosophy, English, Hindi, Sanskrit, Telugu, Anthropology, Applied Economics, Economics, and Parapsychology, Politics, Public Administration, Psychology, Social Work and Sociology, Industrial Relations and Labour Welfare, Education.
2. Bachelor of Library Science (S. L. Sc.)
3. M. Com., and M. B. A.,
4. B. L., B. G. L., and M. L.,
5. Diplomas in (i) Co-operation and Rural Studies (ii) Play writing, (iii) Play Direction (iv) Acting, (v) Hindi, (vi) Sanskrit, (vii) Russian, (viii) French, (ix) Kannada, (x) Tamil and (xi) English.

The B.G.L. Degree course and all the Diploma courses except that in Co-operation and Rural Studies are part time evening courses.

II University Colleges of Science and Technology, Waltair

1. M. Sc. Applied Mathematics, Physics, Chemistry, Botany, Zoology, Geology, Nuclear Physics, Bio-Chemistry, Geography, Statistics and Human Genetics & Physical Anthropology, Bio Sciences, Meteorology and Oceanography.
2. M. Sc. (Tech), Applied Physics, Geo-Physics Applied Geology and Electronics.
3. Diploma Course in Applied Statisics (Part - Time Evening Course)
4. B. Pharm and M. Pharm

III University College of Engineering

i. B. E. - Civil, Electrical, Electronics and Communication, Mechanical, mechanical - Marine Engineering and Metallurgy.
ii M. E.: Civil, Electrical, Mechanical, Marine Engineering.
iii B. Tech., M. Tech. Chemical Engineering.
iv M Sc.: Mineral Process Engineering.

IV Andhra University Post-Graduate Centre. Guntur

1. M. A. Mathematics, Ancient Indian History and Archaeology. Economics, English and Telugu.
2. M. Sc. Physics, Chemistry. Botany and Zoology
3. M. Com.
4. Diploma Course in English. (Part time Evening Course)

RESEARCH FACILITIES

Research facilities leading to Ph. D. Degree are available in all the Colleges. The last date for receipt of applications for admission into Ph. D. Course is 15 th October, 1974 and forms of applications will be supplid on requisition :

There is only limited accommodation in the University Hostels.

Principal,
A. U, Colleges of Arts, Commerce and Law
Visakhapatnam-530003.
Principal,
A. U. Colleges of Seience & Technology,
Visakhapatnam-530003.
Principal,
A. U. College of Engineering,
Visakhapatnam-530013.
Principal,
Andhra University Post-Graduate Centre.
Guntur-522005.

Waltair,
20-7-74.

4 వ వారం

తాగుబోతు నయంరా తమ్ముడు!... ఈ దగాకోరు, పుంజుకోరు యదవల కంటే తాగుబోతు నయంరా తమ్ముడు!...



విశాఖ, శ్రీకాకుళం, ఒరిస్సా జిల్లాలకు : శ్రీ వెంకటేశ్వరా ఫిలింస్ - విశాఖపట్టణం, తూర్పుగోదావరిజిల్లా : శ్రీ విఘ్నేశ్వర ఫిలింస్ - సామర్లకోట, పశ్చిమగోదావరిజిల్లా : శ్రీ నీలేశ్వర కంబైన్స్ - భీమవరం, నెల్లూరు : శ్రీవారి ఫిలింస్ - తిరుపతి, మైసూరు : జి. ఎం. కంబైన్స్, బెంగుళూరు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : న. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి. రామారావు, ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R. No. 1138/57.